31వ వసంతంలోకి

# చురకలు

కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్లా

ఆదివారం,సెప్టెంబర్ 06 ,2026 పేజీలు : 8

## సమాజాభివృద్ధిలో ఉపాధ్యాయుల పాత్ర కీలకం

**అల్ఫోర్స్ అధినేత**
**డా.వి.నరేందర్ రెడ్డి**



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, సెప్టెంబర్ 4:** సమాజాభివృద్ధిలో ఉపాధ్యాయుల పాత్ర కీలకమని అల్ఫోర్స్ అధినేత డా.వి.నరేందర్ రెడ్డి అన్నారు. అల్ఫోర్స్ విద్యాసంస్థల్లో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలను శనివారం అట్టహాసంగా నిర్వహించారు. పట్టణంలోని కృష్ణానగర్, శివ వీధిలా ని అల్ఫోర్స్ ఇ-టెక్నో స్కూల్, విద్యానగర్ లోని స్కూల్ ఆఫ్ జెన్ నెక్స్ట్ లో నిర్వహించిన వేడుకలకు అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డా.వి. నరేందర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ముందుగా డా.సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూల మాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ ఉపాధ్యాయుడు సమాజానికి మార్గదర్శి అని, గురువు లేని సమాజాన్ని ఊహించలేమన్నారు. విద్యార్థులను -మిగతా 2లో

## విద్యార్థులను అన్ని రంగాల్లో తీర్చిదిద్దాలి

**-సామాజిక విలువలు, క్రమశిక్షణ అంశాలను బోధించాలి**
**-ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్**
**-37 మంది ఉత్తమ ఉపాధ్యాయులకు ఘన సన్మానం**







**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డి పేట సెప్టెంబర్ 05 :** విద్యార్థులను కేవలం చదువుకే పరిమితం చేయకుండా అన్ని రంగాల్లో రాణించేలా తీర్చిదిద్దాల్సిన బాధ్యత ఉపాధ్యాయులపై ఉందని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు. విద్యార్థుల్లో సామాజిక విలువలు, క్రమశిక్షణ, మానవీయత, దేశభక్తి వంటి మంచి లక్షణాలను పెంపొందించేలా బోధన సాగాలని ఆయన సూచించారు. జాతీయ ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని రాజన్న సిరిసిల్ల జిల్లాలోని ఉత్తమ ఉపాధ్యాయులను సన్మానించే కార్యక్రమాన్ని శనివారం జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయం (ఐడీఓసీ)లో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం జయ జయహే తెలంగాణ గీతాన్ని ఆలపించారు. ఈ సందర్భంగా జిల్లాలో వివిధ పాఠశాలల్లో ఉత్తమ సేవలు అందిస్తూ విద్యార్థుల విద్యాభివృద్ధికి కృషి చేస్తున్న 37 మంది ఉత్తమ ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. వారికి శాలువాలు కప్పి, ప్రశంసాపత్రాలు అందజేసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ.. విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర అత్యంత కీలకమని అన్నారు. తల్లిదండ్రులు పిల్లలకు జన్మనిస్తే, ఉపాధ్యాయులు వారికి జ్ఞానాన్ని అందించి జీవితంలో ఉన్నతంగా ఎదగడానికి మార్గనిర్దేశం చేస్తారని పేర్కొన్నారు. విద్యార్థుల్లో సృజనాత్మకత, నాయకత్వ లక్షణాలు, క్రీడా స్ఫూర్తి, సామాజిక బాధ్యత వంటి అంశాలను పెంపొందించాలని సూచించారు. ప్రస్తుత పోటీ ప్రపంచంలో విద్యార్థులకు పాఠ్యాంశాలపై అవగాహనతో పాటు నైతిక విలువలు, క్రమశిక్షణ, సమాజం పట్ల బాధ్యత వంటి అంశాలపై అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. ఉపాధ్యాయులు తమ వృత్తిని కేవలం ఉద్యోగంగా కాకుండా విద్యార్థుల జీవితాలను మలిచే పవిత్రమైన బాధ్యతగా -మిగతా 2లో

### హామీలు అమలు చేయండి..

## యువతకు ఉద్యోగాలివ్వండి



**-పాలిటెక్నిక్ విద్యార్థులకు నష్టం చేసే జీవో 97ను వెంటనే రద్దు చేయాలి**
**-మెట్‌పల్లిలో ఎమ్మెల్యే డా. సంజయ్ ఆధ్వర్యంలో భారీ ధర్నా**



**చురకలు విలేకరి, మెట్‌పల్లి, సెప్టెంబర్ 5:** ఎన్నికల సమయంలో విద్యార్థులు, నిరుద్యోగ యువతకు ఇచ్చి న హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం వెంట నే అమలు చేయాలని కోరుతూ కోరుట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే డా. కల్వకుంట్ల సంజయ్ ఆధ్వర్యంలో మెట్‌పల్లిలో శనివారం భారీ ధర్నా నిర్వహించారు. విద్యార్థులు, యువత భవిష్యత్తుతో ప్రభుత్వం చెలగాటమాడకుండా తక్షణమే ఉద్యోగ నియామకాలకు చర్యలు చేపట్టాలని ఎమ్మెల్యే డా. సంజయ్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా కోరుట్ల ఎమ్మెల్యే డా.కల్వకుంట్ల సంజయ్ మాట్లాడుతూ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ అధికారం లోకి వస్తే జాబ్ క్యాలెండర్ విడుదల చేసి నిరుద్యోగ యువతకు ఉద్యోగాలు కల్పిస్తామని, విద్యార్థినులకు స్కూటీలు అందిస్తామని -మిగతా 2లో

### విద్యార్థుల సమస్యల

## పరిష్కారంలో ప్రభుత్వం విఫలం

**-పెండింగ్ లో ఉన్న ఫీజు రియింబర్స్మెంట్‌ను విడుదల చేయాలి**
**-మాజీ మంత్రి జీవన్ రెడ్డి**



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, సెప్టెంబర్ 4:** దేశ భవిష్యత్ అయిన విద్యార్థుల సమస్యల పరిష్కారంలో కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని మాజీ మంత్రి, బీఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి.జీవన్ రెడ్డి విమర్శించారు. బీఆర్ఎస్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు శనివారం కాంగ్రెస్ వెయ్యి రోజుల పాలన వైఫల్యం, ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలపై జగిత్యాల ఆర్డీవో కార్యాలయం వద్ద వందలాది మంది విద్యార్థులు, బీఆర్ఎస్ నాయకులతో కలిసి నిరసన చేపట్టారు. ఈ సమావేశానికి ఎమ్మెల్సీ ఎల్.రమణ, జిల్లా అధ్యక్షుడు కల్వకుంట్ల విద్యాసాగర్ రావు, మాజీ జడ్పీ చైర్ పర్సన్ దావ వసంత సురేష్ హాజరయ్యారు. ఈ సందర్భంగా జీవన్ రెడ్డి మాట్లాడుతూ కేసీఆర్ పాలనలో 33 జిల్లాల్లో 33 మెడికల్ కళాశాలలు, 650 గురుకుల పాఠశాలలు ఏర్పాటు చేశారని, ఫీజు రీయింబర్స్మెంట్ పథకాన్ని పటిష్టంగా అమలు చేశారన్నారు. కేంద్రం ఎస్సీ, ఎస్టీ విద్యార్థుల కోసం రూ.740 కోట్లు విడుదల చేసినా రాష్ట్ర వాటా ఇవ్వక నిధులు వెనక్కి వెళ్లాయని, కళాశాలలకు రూ.12 వేల కోట్లు బకాయి ఉందని ఆరోపించారు. 2 లక్షల ఉద్యోగాల హామీతో 33 నెలలైనా -మిగతా 2లో

## నేడే కోటేశ్వరస్వామి ఉపాలయ జీర్ణోద్ధరణ

**-ఉపాలయంలోనే భక్తులకు స్వామి దర్శనం**
**-10 కోట్లతో అభివృద్ధిపనులకు టెండర్ ప్రక్రియ పూర్తి**
**-పాల్గొననున్న రాష్ట్ర మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కుమార్**



**చురకలు, విలేఖరి, వెల్గటూర్, సెప్టెంబర్ 05 :** జగిత్యాల జిల్లా వెల్గటూర్ మం డలం కోటిలింగాల గోదావరి తీరంలోని శ్రీ కోటేశ్వరస్వామి ఆలయ పునర్ని ర్మాణంలో భాగంగా ప్రభుత్వ దేవాదాయ శాఖ ద్వారా పుష్కరాల నిధులు 10 కోట్లు మంజూరి కావడంతో అభివృద్ధి పనులు చేపట్టెందుకు టెండర్ ప్రక్రియ శనివారం పూర్తయ్యింది. దీనితో ఆదివారం సాయం త్రం ఆలయంలోని దేవతామూర్థులను ఉ త్సవ విగ్రహాలు,కలశాలలో వేద పండి తులతో జీర్ణోద్ధరణ గావించి పూజాధి కాలు, భక్తుల దర్శనం కోసంతాత్కా లికంగా ఏర్పాటు చేసిన బాలాలయంలో స్థాపించునున్నట్లు ఆలయ ఈఓ కోసన కాంతారెడ్డి తెలిపారు. ప్రస్తుత ఆలయాన్ని త్రికుటాలయంగా పునర్నిర్మించే ప్రక్రియలో అభివృద్ధి పనులకు ఆటంకం కలగకుండా స్వామి వారి దర్శ నాన్ని జీర్ణోద్ధరణ అనంతరం బాలాలయంలో భక్తులకు దర్శనం అందించనున్నారు. జీర్ణోద్ధరణ కార్యక్రమంలో రాష్ట్ర సాంఘీక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మన్ కుమార్ పాల్గొంటున్నట్లు ఆలయ కార్యా నిర్వాహకులు తెలిపారు. 10 కోట్ల నిధులతో ఆలయ -మిగతా 2లో

## మదర్ తెరిసా సేవలు చిరస్మరణీయం

**-ఫాతిమా నగర్‌లో మదర్ థెరిసా విగ్రహం వద్ద ప్రత్యేక ప్రార్థనలు**



**చురకలు ప్రతినిధి,హనుమకొండ సెప్టెంబర్ 05 :** మదర్ తెరిసా వర్ధంతి సందర్భంగా ఫాతిమా నగర్‌లోని మదర్ తెరిసా విగ్రహం వద్ద ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి పాల్గొని మదర్ తెరిసాకు ఘన నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ.. సమాజంలోని పేదలు, నిరుపేదలు, అనాథలు, నిరాశ్రయులు, అభాగ్యుల కోసం మదర్ తెరిసా చేసిన సేవలు చిరస్మరణీయమని అన్నారు. ఎలాంటి స్వార్థం లేకుండా మానవ సేవకు తన జీవితాన్ని అంకితం చేసిన ఆమె సేవా స్ఫూర్తి ప్రతి ఒక్కరికీ ఆదర్శప్రాయమని పేర్కొన్నారు.మదర్ తెరిసా చూపిన మానవతా మార్గంలో ప్రతి ఒక్కరూ నడవాలని, సమాజంలో ఆపదలో ఉన్న వారికి అండగా నిలవాలని ఆయన పిలుపునిచ్చారు. ఆమె ఆశయాలను కొనసాగిస్తూ సేవా కార్యక్రమాలను మరింత విస్తరించాల్సిన అవసరం ఉందన్నారు.అనంతరం మదర్ తెరిసా విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో తెలుగు అకాడమి చైర్మన్ ప్రొఫెసర్ కూరపాటి వెంకటనారాయణ, స్థానిక నాయకులు, కార్యకర్తలు, ప్రజలు తదితరులు పాల్గొని మదర్ తెరిసా సేవలను స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఫాదర్ కాసు మర్రెడ్డి, టామీ, ఆర్. రాజ్ మోహన్ రావు, ఎం భాస్కర్, బి దయాసాగర్ , అల్లం ప్రకాష్ రెడ్డి, సుధీర్ రెడ్డి, సుధాకర్ రెడ్డి, మత్యాస్ రెడ్డి, ఇన్నారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఖతర్ రాయబారిగా డాక్టర్ శ్రీకర్ రెడ్డి



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ సెప్టెంబర్ 5 :** కతర్ దేశపు రాయబారిగా హెచ్.ఈ.డా.శ్రీకర్ రెడ్డి,ఖతర్‌కు భారతదేశ నూతన రాయబారిగా నియమితులై, శుక్రవారం దోహాకు చేరుకున్నారు.భారత రాయబార కార్యాలయం చార్జ్ డి'అఫైర్స్ (సి డి ఏ) సందీప్ కుమార్ , ఖతర్ విదేశాంగ మంత్రిత్వ శాఖ ప్రోటోకాల్ డైరెక్టర్ హెచ్.ఈ. అంబాసిడర్ ఇబ్రహీం యూసుఫ్ ఫఖ్రో తో కలిసి డా. శ్రీకర్ రెడ్డి కి ఘన స్వాగతం పలికారు.కొత్త రాయబారి డా. శ్రీకర్ రెడ్డి కి ఆత్మీయంగా, సాదరంగా స్వాగతం పలికినందుకు హెచ్.ఈ. అంబాసిడర్ ఇబ్రహీం ఫఖ్రో కి భారత రాయబార కార్యాలయం హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేసింది.భారత్-ఖతర్ దేశాల మధ్య ఎన్నో సంవత్సరాలుగా కొనసాగుతున్న సన్నిహితమైన, స్నేహపూర్వక సంబంధాలను మరింత బలోపేతం చేసేందుకు డా.శ్రీకర్ రెడ్డి నాయకత్వంలో ముందుకు సాగాలని ఆశిస్తున్నాము పలువురు పేర్కొన్నారు.ఈ సందర్భంగా పలువురు భారతీయులు గులాం రసూల్ హర్షం వ్యక్తం చేశారు.

# హామీలు అమలు చేయండి.. యువతకు...

**మొదటి పేజీ తరువాయి....** అనేక హామీలు ఇచ్చిందన్నారు. అయితే అధికారంలోకి వచ్చిన తర్వాత ఆ హామీల అమలును పూర్తిగా విస్మరించిందని విమర్శించారు. నిరుద్యోగ యువత ఉద్యోగాల కోసం కాళ్లు కాయలు కాచేలా ఎదురుచూస్తున్నప్పటికీ ప్రభుత్వం స్పష్టమైన జాబ్ క్యాలెండర్ ప్రకటించకపోవడం బాధాకరమన్నారు. వెంటనే ఉద్యోగ ఖాళీల వివరాలతో జాబ్ క్యాలెండర్ విడుదల చేసి, పారదర్శకంగా ఉద్యోగ నియామక ప్రక్రియ చేపట్టాలని డిమాండ్ చేశారు. అలాగే పాలిటెక్నిక్ విద్యార్థులు, వారి విద్యా వ్యవస్థకు నష్టం కలిగించే జీవో నెంబర్ 97ను వెంటనే రద్దు చేయాలని ఎమ్మెల్యే డా. సంజయ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వం తన మొండివైఖరిని వీడి విద్యార్థులకు అనుకూలంగా నిర్ణయాలు తీసుకోవాలని కోరారు. విద్యార్థులకు అందాల్సిన స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధులు సకాలంలో అందక అనేక కుటుంబాలు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని తెలిపారు. పేద, మధ్యతరగతి విద్యార్థుల చదువులకు ఆటంకం కలగకుండా పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. యువతకు ఉద్యోగాలు, విద్యార్థులకు సంక్షేమ పథకాలు అందించడం ప్రభుత్వ బాధ్యత అని, ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను విస్మరించడం ప్రజలను మోసం చేయడమేనని ఎమ్మెల్యే డా. సంజయ్ మండిపడ్డారు. జాబ్ క్యాలెండర్‌ను వెంటనే ప్రకటించి ఉద్యోగ నియామకాలు చేపట్టాలని, విద్యార్థులకు ఇచ్చిన స్కూటీల హామీని అమలు చేయాలని, పెండింగ్ స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధులను విడుదల చేయాలని, పాలిటెక్నిక్ విద్యార్థులకు నష్టం కలిగించే జీవో 97ను రద్దు చేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ ధర్నా కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, యువజన నాయకులు, విద్యార్థులు, నిరుద్యోగ యువత, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు.

## సమాజాభివృద్ధిలో ఉపాధ్యాయుల పాత్ర కీలకం

**మొదటి పేజీ తరువాయి....** తీర్చిదిద్దడంలో, సమాజాభివృద్ధిలో ఉపా ధ్యాయుల పాత్ర కీలకమన్నారు. భారతరత్న డా.రాధాకృష్ణన్ సేవలు స్ఫూర్తి దాయకమని, ఆయన ఆదేశిక సూత్రాలు నేటికీ ఆచరణలో ఉండటం ఆయన అంకితభావానికి నిదర్శనమన్నారు. వేడుకల్లో భాగంగా సెల్ఫ్ గవర్నమెంట్ డే నిర్వహించి విద్యార్థులకు బోధించే అవకాశం కల్పించారు. సాంస్కృతిక కార్యక్రమాలు, గురువు ఔన్నత్యాన్ని చాటే నృత్య ప్రదర్శనలు ఆకట్టు కున్నాయి. అద్భుత ప్రదర్శన ఇచ్చిన విద్యార్థులకు ప్రశంసా పత్రాలు అందజేశారు. అనంతరం ఉపాధ్యాయులు నరేందర్ రెడ్డిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్స్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## విద్యార్థుల సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం విఫలం

**మొదటి పేజీ తరువాయి....** 33 వేల ఉద్యోగాలు ఇవ్వలేదని, తులం బంగారం, కేసీఆర్ కిట్ నిలిపివేశారని విమరి ంచారు. జగిత్యాల ఎమ్మెల్యే బీఆర్ఎస్ తరఫున గెలిచి కాంగ్రెస్ లో చేరారని, పార్టీ మారితేనే అభివృద్ధి జరుగుతుందా అని ప్రశ్నించారు. అనంతరం ఎమ్మెల్సీ ఎల్.రమణ మాట్లాడుతూ 100 రోజుల్లో ఆరు గ్యారంటీలు అమలు చేస్తామని చెప్పి వెయ్యి రోజులైనా అమలు చేయలేదని, కేసీఆర్ పిలుపు మేరకు రాష్ట్రవ్యాప్తంగా పోరాటం చేస్తున్నామన్నారు. రేవంత్ కు కమీషన్లపై ఉన్న శ్రద్ధ పేద విద్యార్థుల ఫీజు రీయింబర్స్మెంట్ పై లేదని, గ్రీన్ ఛానల్ ఏర్పాటు చేసి నిధులు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం జిల్లా అధ్యక్షుడు విద్యాసాగర్ రావు మాట్లాడుతూ విద్యార్థుల ఖాతాల్లో డబ్బులు వేస్తామనడం కొత్త నాటకమని, యువతకు స్కూటీలు, నిరుద్యోగ భృతి ఇవ్వలేదని, అన్ని వర్గాలను మోసం చేశారని అన్నారు. హామీలు నెరవేర్చే వరకు పోరాటం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## 50 ఏళ్లుగా పేటలో ఘనంగా శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు

**నారాయణపేట ప్రతినిధి, (చురకలు):** నారాయణపేట జిల్లా కేంద్రంలో క్షత్రియ సమాజం యువజన సంఘాల ఆధ్వ ర్యంలో గత 50 ఏళ్లుగా కొనసాగుతున్న శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు. ఈ ఏడు కూడా కనీవినీ ఎరుగని రీతిలో అత్యంత వైభవంగా జరిగాయి. చౌక్ బజార్ మిత్ర మండలి ప్రోత్సాహంతో పట్టణంలోని గణేష్ మార్గం నుండి సెంటర్ చౌక్ వర కు శ్రీకృష్ణుడి శకటాల ఊరేగింపు వైభ వంగా సాగింది. సెంటర్ చౌక్‌లో నిర్వ హించిన పాలుట్ల ఉత్సవంలో యువకు లు పిరమిడ్ ఆకారంలో ఒకరిపై ఒకరు ఎక్కి ఉట్లు కొట్టిన తీరు చూపరులను ఎంతగానో అలరించింది. హరే రామ హరే కృష్ణ భక్త బృందం ఏర్పాటు చేసిన రాధాకృష్ణుల మూర్తులకు మున్సిపల్ చైర్‌పర్సన్ కొండ శ్వేతా సత్య యాదవ్, వైస్ చైర్మన్ మంజుల జి.ఆర్.రెడ్డి, టౌన్ బిల్డర్ వెంకట్ రాములు ప్రత్యేక పూజలు నిర్వహించి, ఉత్సవ కమిటీలకు ఆహ్వా నం పలికారు. అనంతరం టౌన్ బిల్డర్ వెంకట్ రాములు తమ మాతృమూర్తి ది వంగత సిద్ది లక్ష్మమ్మ జ్ఞాపకార్థం శ్రీకృష్ణ ఉత్సవ కమిటీల సభ్యులకు మెమెం టోలను అందజేశారు.50 ఏళ్ల క్రితం దూల్పేట్ యువజన సంఘం ఆధ్వ ర్యంలో పురుడు పోసుకున్న ఈ వేడు కలో 25 ఏళ్లుగా భాగస్వామ్యమై ఉత్స వాలను నిర్వహిస్తున్నారు.

## విద్యార్థులను అన్ని రంగాల్లో తీర్చిదిద్దాలి

**మొదటి పేజీ తరువాయి...** భావించాలని కోరారు.జిల్లా కలెక్టర్ గరిమ అగ్ర వాల్ మాట్లాడుతూ ఉత్తమ ఉపాధ్యాయుల సేవలను అభినందించారు. విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను గుర్తించి ప్రోత్సహించడంలో ఉపాధ్యాయులు కీలక పాత్ర పోషిస్తున్నారని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా ప్రమాణాలను మరింత మెరుగుపరిచేందుకు ఉపాధ్యాయులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా తమ సేవలను గుర్తించి సన్మానించడం పట్ల ఉత్తమ ఉపాధ్యాయులు సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమం ఉపాధ్యాయుల్లో మరింత ఉత్సాహాన్ని నింపిందని పేర్కొన్నారు.కార్యక్రమంలో విద్యాశాఖ అధికారులు, ఉపాధ్యాయులు, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## నేడే కోటేశ్వరస్వామి ఉపాలయ జీర్ణోద్ధరణ

**మొదటి పేజీ తరువాయి....** పునరుద్ధరణ కు 4.5 కోట్లు, గాలిగోపుర నిర్మాణం కు1కోటి, ఆఫీస్ భవనం,4రేకుల షెడ్లు, టాయిలెట్స్, డ్రెస్సింగ్ రూమ్స్, ఎలక్ట్రిసిటీ,జనరేటర్,క్యూలైన్స్,తదితరఅభివృద్ధిపనులుచేపట్టనున్నట్లు తెలిసింది.గోదావరి పుష్కరాలు సమీపిస్తుండడంతో ఈ అభివృద్ధి పనులను యుద్ధప్రాతిపదికన చేపట్టి పూర్తిచేయనున్నట్లు దేవాదాయ శాఖ అధికారులు స్పష్టం చేస్తున్నారు.

## ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారం అందుకున్న చింతకుంట్ల పోచయ్య



**మంథని సెప్టెంబర్ 5 (చురకలు ప్రతినిధి) :** ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా మంథని పట్టణంలోని బాలికల ఉన్నత పాఠశాల ఉపాధ్యాయుడు జిల్లా స్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయుడిగా ఎంపికైన చింతకుంట్ల పోచయ్య జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష చేతుల మీదుగా ప్రశంసా పత్రం అందుకున్నారు. విద్యారంగంలో ఆయన అందిస్తున్న విశిష్ట సేవలను, విద్యార్థుల పట్ల చూపుతున్న అంకితభావాన్ని గుర్తించి జిల్లా యంత్రాంగం ఈ పురస్కారానికి ఎంపిక చేసింది. శనివారం జిల్లా కలెక్టరేట్ లో జరిగిన ఉపాధ్యాయ దినోత్సవ వేడుకల్లో కలెక్టర్ ఆయనను ఘనంగా సత్కరించి ప్రశంసా పత్రాన్ని అందజేశారు. ఈ సంద ర్భంగా చింతకుంట్ల పోచయ్య ను పలువురు ప్రజా ప్రతినిధులు, ఉపాధ్యా యులు, సంఘ పెద్దలు, గ్రామస్తులు అభినందించారు. ఆయన భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పురస్కారాలు అందుకోవాలని ఆకాంక్షించారు.

## శ్రీ చైతన్య పాఠశాలలో శ్రీకృష్ణ జన్మాష్టమి సంబరాలు



**చురకలు, విలేఖరి, వెల్గటూర్, సెప్టెంబర్ 05 :** జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండల కేంద్రం శ్రీ చైతన్య పాఠశాలలోశనివారం శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకను ఘనంగా నిర్వహించారు.కరస్పాండెంట్ బిడారి సతీష్ ఆధ్వర్యంలో భక్తిశ్రద్ధలతో పండగ వాతావర ణం ఉట్టిపడేలా కృష్ణుడి చిత్ర పటానికి పూలమాలలు వేసి పూజలు నిర్వహించారు. చిన్నారి విద్యార్థులు రాదా కృష్ణులతో పాటు గోపెమ్మల వేషాధారణలతో ఆడిపాడిన తీరు అందరిని ఆకట్టుకుంది. కృష్ణనామస్మరణతో పాఠశాల ప్రాంగణం ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది.ఉట్టికొట్టే కార్యక్రమం వైభవంగా జరిగింది. శ్రీకృష్ణుడి బోధనలు సమాజానికి మార్గ దర్శకమని, సత్యధర్మాలతో మానవతావిలువలు పెంపొందిం చాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ ఎండి శహిదొద్దిన్, వ్యాయామ ఉపాధ్యాయురాలు సుమ, రాజేష్ , కృపాకర్, వనజ, అంజలి, గౌతమి, సంధ్య, మల్లీశ్వరి, అండాల్, సాత్విక, కళ్యాణి, సునీత, సాహితి, అనూష, రంజిత, సువర్ణ, స్వప్న, శిరీష,అనితలు పాల్గొన్నారు.

## మున్సిపల్ చైర్మన్ కుటుంబాన్ని పరామర్శ



**చురకలు విలేకరి, రాయికల్, సెప్టెంబర్ 5 :** రాయికల్ మున్సిపల్ చైర్మన్ మున్సిపల్ చైర్మన్ కట్కం రవీంధర్ తల్లి లక్ష్మి మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను ఎమ్మెల్సీ రమణ శనివారం పరామర్శించి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.వీరి వెంట నాయకులు కార్తీక్,పురుషోత్తం,తురగ శ్రీధర్ రెడ్డి,కొయ్యేడి మహిపాల్,బత్తిని భూమయ్య,బర్కం మల్లేష్,అనిల్,రాకేష్ నాయక్ ,కడకుంట్ల నరేష్,మహేష్,మంజూర్,సంతోష్,గంగారెడ్డి తదితరులు ఉన్నారు.

## ఘనంగా టీచర్స్ డే వేడుకలు



**చురకలు విలేకరి, కొడిమ్యాల, సెప్టెంబర్ 5 :** మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి, ఉపాధ్యాయ దినోత్సవాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ పి.గోపాల్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ విద్యార్థులు సర్వేపల్లిని ఆదర్శంగా తీసుకుని ఉన్నత స్థాయికి ఎదగాలని కోరారు. రాధాకృష్ణన్ అధ్యాపకుడిగా, ప్రొఫెసర్ గా, వైస్ ఛాన్సలర్ గా, ఉపరాష్ట్రపతిగా, రాష్ట్రపతిగా బాధ్యతలు నిర్వహించారని గుర్తు చేశారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ బండ్ల భాస్కర్, అధ్యాపకులు చెలిమల జయపాల్ రెడ్డి, నాంపల్లి, ప్రమోద్ కుమార్, బాలకృష్ణారెడ్డి, అనిల్, తిరుపతి, నర్సయ్య, శ్యాం కుమార్, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు

**-ఉపాధ్యాయులకు సన్మానం**
**-విద్యార్థుల భవిష్యత్ నిర్మాణంలో గురువులదే కీలక పాత్ర**



**చురకలు విలేకరి ఇబ్రహీంపట్నం సెప్టెంబర్ (05) :** ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలంలోని పలు ప్రభుత్వ పాఠశాలల్లో శనివారం ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా విద్యార్థులు తమకు విద్యాబుద్ధులు నేర్పుతున్న ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించి,గురువుల పట్ల తమకున్న గౌరవాన్ని చాటుకున్నారు.పాఠశాలల ఆవరణల్లో పండుగ వాతావరణం నెలకొంది.మండలంలోని గోదూర్, తిమ్మాపూర్,తిమ్మాపూర్ తండా, యామాపూర్,ఫకీర్ కొండాపూర్, వేములకుర్తి,బర్దిపూర్,ములరాంపూర్, ఎర్దండి,కోమటికొండాపూర్,వర్షకొండ, డబ్బ,ఎర్రాపూర్,అమ్మకపేట్, ఇబ్రహీంపట్నం, కేశాపూర్, కోజన్ కొత్తూర్ గ్రామాల్లోని పాఠశాలల్లో ఉపాధ్యాయ దినోత్సవ కార్యక్రమాలు నిర్వహించారు.ఈ సందర్భంగా పాఠశాలల్లో విద్యార్థులు ఉపాధ్యాయులకు పుష్పగుచ్ఛాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. పలుచోట్ల ఉపాధ్యాయులకు శాలువాలు కప్పి, పుష్పమాలలు వేసి ఘనంగా సన్మానించారు.ఉపాధ్యాయుల సేవలను గుర్తు చేసుకుంటూ విద్యార్థులు ప్రసంగాలు,సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.తమ జీవితంలో ఉపాధ్యాయులు అందించిన మార్గదర్శకత్వాన్ని విద్యార్థులు గుర్తు చేసుకున్నారు.విద్యార్థులకు కేవలం పాఠ్యాంశాలను బోధించడమే కాకుండా, క్రమశిక్షణ,నైతిక విలువలు, సామాజిక బాధ్యత,మానవతా విలువలను అలవర్చడంలో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో కీలకమని పలువురు పేర్కొన్నారు.ఒక మంచి ఉపాధ్యాయుడు విద్యార్థి జీవితాన్ని సరైన దిశలో నడిపించగలడని అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులు పరిమిత వనరులతోనే విద్యార్థులకు మెరుగైన విద్య అందించేందుకు చేస్తున్న కృషిని అభినందించారు.

**సర్వేపల్లి రాధాకృష్ణన్ సేవల స్మరణ...**

భారత మాజీ రాష్ట్రపతి, ప్రముఖ తత్వవేత్త, విద్యావేత్త డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని పురస్కరించు కొని ప్రతి సంవత్సరం సెప్టెంబర్ 5న ఉపాధ్యాయ దినోత్సవాన్ని నిర్వహిస్తున్న విషయం తెలిసిందే. దేశ భవిష్యత్ తరాలను తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్రను గుర్తిస్తూ ఈ రోజును ఘనంగా నిర్వహిస్తారు. ఈ సందర్భంగా పాఠశాలల్లో రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈకార్యక్రమాల్లో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు, పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు అందుకున్న మహమ్మద్ హమీదుల్లాహ్ ఖాన్

**చురకలు ప్రతినిధి కోరుట్ల, సెప్టెంబర్ 05 :** జాతీయ ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని జగిత్యాల జిల్లా విద్యాశాఖ తరపున అందించే జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుకు కోరుట్ల ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో స్కూల్ అసిస్టెంట్ (తెలుగు)గా పనిచేస్తున్న మహమ్మద్ హమీదుల్లాహ్ ఖాన్ ఎంపికై అవార్డును అందుకున్నారు.గత 24 సంవత్సరాలు గా తెలుగు భాషను బోధిస్తూ విద్యార్థు ల్లో భాషపై ఆసక్తిని పెంపొందించడంలో ఆయన విశేష కృషి చేస్తున్నారు. 1998 లో ధర్మపురి తెలుగు కళాశాలలో బి.ఏ. లిటరేచర్ పూర్తి చేసి,కాకతీయ విశ్వవిద్యాలయం నుంచి గోల్డ్ మెడల్ సాధించారు.1998-99లో వరంగల్‌లో తెలుగు పండిట్ శిక్షణ పూర్తి చేసి, 1999-2001లో ఉస్మానియా విశ్వవిద్యాలయంలో ఎం.ఏ. తెలుగు డిస్టింక్షన్‌లో ఉత్తీర్ణులయ్యారు. అనంతరం యూజీసీ-నెట్‌లో అర్హత సాధించారు.2001 డీఎస్సీ ద్వారా లాంగ్వేజ్ పండిట్ (తెలుగు)గా ఉపాధ్యాయ వృత్తిలోకి ప్రవేశించిన ఆయన,2006 డీఎస్సీ ద్వారా స్కూల్ అసిస్టెంట్ (తెలుగు)గా ఎంపికయ్యారు. ఇప్పటివరకు 24సంవత్సరాల ఉపాధ్యాయ సేవను పూర్తి చేశారు. భాషకు మతంతో సంబంధం లేదు అనే భావనతో తెలుగు భాషా బోధనలో ఆయన చేస్తున్న కృషి ప్రశంసనీయమని పలువురు కొనియాడారు. పద్యాలు, వ్యాకరణ అంశాలను విద్యార్థులకు సులభంగా అర్థమయ్యేలా సరళమైన శైలిలో, వినూత్న బోధనా పద్ధతులను అనుసరిస్తూ బోధిస్తున్నారు.ఆధునిక సాంకేతికతను సైతం తెలుగు భాషా బోధనలో సమర్థవంతంగా వినియోగి స్తున్నారు. ఐఎఫ్‌పీ, డిజిటల్ కంటెంట్ తదితర సాంకేతిక సాధనాలను ఉప యోగిస్తూ విద్యార్థులు తెలుగు భాషను



సులభంగా నేర్చుకునేలా కృషి చేస్తున్నారు.ముఖ్యంగా చదవడం, రాయడం వంటి కనీస అభ్యసన సామర్థ్యాల్లోవిద్యార్థులు వెనుకబడకుండా వారిని తీర్చిదిద్దుతున్నారు.హమీదుల్లాహ్ ఖాన్ బోధనతో స్ఫూర్తి పొందిన పలువురు విద్యార్థులు ఎం.ఏ. తెలుగు చదివి తెలుగు పండిట్ శిక్షణ పొంది తెలుగు ఉపాధ్యాయులుగా స్థిరపడటం విశేషం.అలాగే జగిత్యాల జిల్లాలో తెలుగు భాషాభివృద్ధి కోసం ఏర్పాటు చేసిన తెలుగు భాషా ఫోరం వ్యవస్థాపక సభ్యుల్లో ఒకరిగా కొనసాగుతూ తెలుగు భాష అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్నారు.జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు అందుకున్న సందర్భంగా జగిత్యాల జిల్లా విద్యాశాఖాధికారి కే. రాము, కోరుట్ల మండల విద్యాధికారి నరేశం, తెలుగు భాషోపాధ్యాయులు, వివిధ ఉపాధ్యాయ సంఘాల జిల్లా బాధ్యులు హమీదుల్లాహ్ ఖాన్‌ను అభినందించారు.

# దేశ భవిష్యత్తు తరగతి గదిలోనే నిర్మితమవుతుంది

**చురకలు విలేకరి, రాయికల్, సెప్టెంబర్ 5 :** దేశ భవిష్యత్తు తరగతి గదిలోనే నిర్మితమవుతుందని ఆ భవిష్యత్తు ఉపాధ్యాయుల మీద ఆధారపడి ఉందని లయన్స్ క్లబ్ అధ్యక్షులు వాసం ప్రసాద్ అన్నారు.శనివారం ఉపాధ్యాయుల దినోత్సవాన్ని పురస్కరించుకుని రాయికల్ పట్టణంలో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మండల విద్యాధికారి శ్రీపతి రాఘువులు,జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీతలు గాజేంగి రాజేశం, బెజ్జంకి హరికృష్ణ లను సాలువా మెమొంటోతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా



మాట్లాడుతూ విద్యార్థులను సమాజంలో ఉన్నత వ్యక్తులుగా తీర్చి దిద్దేది గురువులేనని అలాంటి ఉపాధ్యాయు లను లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో సన్మానించడం అభినందనీయమన్నారు. ఉపాధ్యాయులు తరగతి గదిలో బోధించే పాఠాలు విద్యార్థుల బంగారు భవిష్యత్తు కు పునాదులు వేస్తాయన్నారు. తల్లిదండ్రుల కన్న ఉపాధ్యాయులు చెప్పే పాఠాలతోనే విద్యార్థులు భవిష్యత్తులో సరైన మార్గాన్ని ఎంచుకుంటారన్నారు. ఉపాధ్యాయులు గ్రామంలోని బాలబాలికలకు విద్య అందించేందుకు విశేషంగా కృషి చేస్తున్నారని ప్రశంసించారు.ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి ప్రభుత్వ ఉపాధ్యాయులు పాటుపడాలని సూచించారు.ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ప్రధాన కార్యదర్శి కనపర్తి శ్రీనివాస్,కోశాధికారి సుధవేణి మురళి,చార్టర్డ్ ప్రెసిడెంట్ మోర హన్మాండ్లు,క్లబ్ సభ్యులు మచ్చ శేఖర్,దాసరి గంగాధర్,ఆడెపు రామ్ ప్రసాద్,పారి పెల్లి శివ ప్రసాద్,పులి రమేష్,సత్యనారాయణ,గ్రామీణ వైద్యులు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## వినాయక చవితిలో విద్యుత్ భద్రతే ప్రధానం

**-టీజీఎన్ పీడీసీఎల్ ఎస్ఈ సుదర్శనం**



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, సెప్టెంబర్ 5 :** వినాయక చవితి వేడుకల్లో విద్యుత్ భద్రతే అత్యంత ప్రాధాన్యత అని, గణేష్ మండపాలు, నిమజ్జన మార్గాల్లో ప్రత్యేక తనిఖీలు చేపడుతున్నామని జగిత్యాల సర్కిల్ ఎస్ఈ బి.సుదర్శనం తెలిపారు. శనివారం ఆయన మాట్లాడుతూ ఈ నెల 14న వినాయక చవితి సందర్భంగా ప్రజలు, మండప నిర్వాహకులు, విద్యుత్ సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని సూచించారు. పండుగలో ఆనందం ఎంత ముఖ్యమో ప్రాణ భద్రత అంతకంటే ముఖ్యమని, చిన్న నిర్లక్ష్యం ప్రాణాంతకం అవుతుందని హెచ్చరించారు. నిమజ్జన మార్గాల్లో విగ్రహాల ఎత్తు, ట్రక్కులు, క్రేన్లను దృష్టిలో ఉంచుకుని లైన్లు, స్తంభాలు, ట్రాన్స్‌ఫార్మర్లను ముందే తనిఖీ చేయాలని సిబ్బందికి సూచించారు. తక్కువ ఎత్తులో ఉన్న లైన్లను గుర్తించి సాంకేతిక చర్యలు చేపట్టాలన్నారు. ప్రజలు, నిర్వాహకులకు సూచనలు చేస్తూ విద్యుత్ లైన్లకు దగ్గరగా విగ్రహాలు, క్రేన్లు, మెటల్ ఫ్రేములు తీసుకెళ్లవద్దని, సురక్షిత దూరం పాటించాలని, తెగిన తీగలు, లూజ్ లైన్లు కనిపిస్తే తాకకుండా 1912 టోల్ ఫ్రీ నంబర్ కు సమాచారం ఇవ్వాలని కోరారు. మండపాల్లో అధికారిక కనెక్షన్ తీసుకోవాలని, ఐఎస్ఐ మార్క్ వైర్లు, ఎంసిబిలు వాడాలని, తడిసిన వైర్లను తాకవద్దని, పిల్లలను విద్యుత్ పరికరాలకు దూరంగా ఉంచాలని సూచించారు. కేబుల్, ఇంటర్నెట్ వైర్లు వేలాడకుండా ఆపరేటర్లతో సమన్వయం చేస్తున్నామన్నారు.

## ఎంబీబీఎస్‌లో సీట్లు సాధించిన మల్లాపూర్ విద్యార్థినీలు



**చురకలు విలేకరి, మల్లాపూర్, సెప్టెంబర్ 5 :** మల్లాపూర్ మండలంలోని విద్యార్థినీలు ఎంబీబీఎస్ మొదటి రౌండ్ కౌన్సిలింగ్ ఫలితాలను ప్రభుత్వం విడుదల చేయగా ప్రభుత్వ వైద్యకళాశాలలో ఇరువురు విద్యార్థినీలు సీట్లు పొందారు. మండలంలోని రేగుంట గ్రామానికి చెందిన మోతె హన్సిక స్టేట్ మెరిట్ 6547 ర్యాంకు సాధించి ఆసిఫాబాద్ లోని ప్రభుత్వ కళాశాలలో సీటు సాధించగా రత్నాపూర్ గ్రామానికి చెందిన సుద్దపల్లి మల్లీశ్వరీ స్టేట్ మెరిట్ 2312 ర్యాంక్ సాధించి నిజామాబాద్ లోని ప్రభుత్వ కళాశాలలో సీటు సాధించింది. కాగా వీరిని పలువురు గ్రామస్తులు తల్లిదండ్రులను అభినందించి భవిష్యత్తులో ఉత్తమ వైద్యులుగా మండలానికి గ్రామానికి మంచి పేరును తీసుకరావాలని ఆకాంక్షించారు.

## జగిత్యాల జిల్లా వాసికి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, సెప్టెంబర్ 5 :** ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని వికారాబాద్ జిల్లా కొడంగల్ నియోజకవర్గంలో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో జగిత్యాల జిల్లా వాసి భూముల నరేష్ కుమార్ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డును అందుకున్నారు. సీఎం సభలో నిర్వహించిన టీచర్స్ డే కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి యోగితా రాణి,ఎం.జె.పి.కార్యదర్శి బి.సైదులు చేతుల మీదుగా నరేష్ కుమార్ ఈ అవార్డును స్వీకరించారు. జగిత్యాల జిల్లాకు చెందిన వ్యక్తి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు అందుకోవడం పట్ల జిల్లా వాసులు, విద్యాభిమానులు హర్షం వ్యక్తం చేస్తూ నరేష్ కుమార్కు శుభాకాంక్షలు తెలిపారు.

# గురుకులాలను నిర్వీర్యం చేస్తున్న కాంగ్రెస్ సర్కార్

**-మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్**

**-కాంగ్రెస్ తీరుపై ధర్మపురిలో బీఆర్ఎస్ భారీ ర్యాలీ**



**చురకలు విలేకరి, ధర్మపురి, సెప్టెంబర్ 5 :** కాంగ్రెస్ ప్రభుత్వం గురుకులాలను నిర్వీర్యం చేస్తుందని మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం విద్యార్థులు, నిరుద్యోగులు,యువతను మోసం చేసిందని ఆరోపిస్తూ బీఆర్ఎస్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు శనివారం ధర్మపురి పట్టణంలో అంబేద్కర్ విగ్రహం నుండి గాంధీ చౌక్ వరకు బీఆర్ఎస్ భారీ నిరసన ర్యాలీ నిర్వహించింది.ఈ సందర్భంగా మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ మాట్లాడుతూ కాంగ్రెస్ ఇచ్చిన యూత్ డిక్లరేషన్ హామీల డిక్లరేషన్ కాదని,మోసాల డిక్లరేషన్ అని విమర్శించారు. ప్రభుత్వం రూ.14వేల కోట్ల ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలు పెట్టడం వల్ల కళాశాలలు సర్టిఫికెట్లు ఇవ్వక విద్యార్థుల భవిష్యత్తు అంధకారంలో పడిందని,బెస్ట్ అవైలబుల్ స్కూళ్లకు రూ.300 కోట్ల బకాయిలతో పిల్లలను బయటకు పంపుతున్నారని ఆరోపించారు. 250 నర్సింగ్ స్కూళ్ల మేనేజ్మెంట్ కోటా స్కాలర్షిప్ రద్దుకు కమిషనర్ తో లేఖ రాయించారన్నారు. గురుకులాలను నిర్వీర్యం చేసి యంగ్ ఇండియా మోడల్ స్కూళ్ల పేరుతో కాలయాపన చేస్తున్నారని, 2 వేల పాఠశాలలు మూతపడి 1.25 లక్షల అడ్మిషన్లు తగ్గాయన్నారు. ఏటా 2 లక్షల ఉద్యోగాల హామీ ఇచ్చి కేసీఆర్ ఇచ్చిన 50 వేల ఉద్యోగాలను తమ ఖాతాలో వేసుకుంటున్నారని ఎద్దేవా చేశారు. టెన్త్ కు రూ.5 వేలు, ఇంటర్ కు రూ.20 వేలు, డిగ్రీకి లక్ష, పీజీకి 2 లక్షలు, పీహెచ్డీకి 5 లక్షలు, విద్యార్థినులకు స్కూటీల హామీలు ఏమయ్యాయని నిలదీశారు. సోషల్ వెల్ఫేర్ కొనుగోళ్లలో స్థానిక ఎస్సీ, ఎస్టీ కాంట్రాక్టర్లను పక్కనపెట్టి గుజరాత్ కాంట్రాక్టర్లకు కట్టబెట్టారని, ఉచిత బస్సును సరిగా నిర్వహించడం లేదని విమర్శించారు. కేసీఆర్ హయాంలో 7.50 లక్షల రేషన్ కార్డులు ఇస్తే ఇప్పుడు స్మార్ట్ కార్డుల పేరుతో కాలయాపన చేస్తున్నారని, కేటీఆర్ మంజూరు చేసిన రూ.25 కోట్ల నిధులు, అక్క పెల్లి ప్రాజెక్టు, రోడ్ల నిర్మాణం నిలిపివేశారని ఆరోపించారు. ఫీజు బకాయిలు రూ.14 వేల కోట్లు, బెస్ట్ స్కూళ్లకు రూ.300 కోట్లు వెంటనే విడుదల చేయాలని, నర్సింగ్ స్కాలర్షిప్ రద్దు నిర్ణయాన్ని ఉపసంహరించాలని డిమాండ్ చేశారు.

# జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు అందుకున్న నర్సింగరావు

**చురకలు విలేకరి, మల్లాపూర్, సెప్టెంబర్ 5 :** విద్యార్థుల అభ్యున్నతే లక్ష్యంగా 24 సంవత్సరాలుగా విద్యారంగంలో విశిష్ట సేవలందిస్తున్న గురుగుపెల్లి నర్సింగరావు జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు లభించింది. ఈ సందర్భంగా శనివారం జగిత్యాల కలెక్టరేట్‌లో నిర్వహించిన కార్యక్రమం లో జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ ఎం. సంజయ్ కుమార్, అడిషనల్ కలెక్టర్ రాజా గౌడ్, జిల్లా విద్యాధికారి కె. రాము, జిల్లా గ్రంథాలయ చైర్మన్ దినేష్ కుమార్ చేతుల మీదుగా ఆయన ఈ అవార్డును స్వీకరించారు. నర్సింగరావు తన 24 సంవత్సరాల ఉపాధ్యాయ సేవలో వివిధ పాఠశాలల్లో అంకితభావంతో పనిచేశారు. మల్లాపూర్ మండలం రేగుంట ప్రాథమిక పాఠశాలలో 7 సంవత్సరాలు, రాయికల్ మండలం మూటపల్లి ప్రాథమిక పాఠశాలలో 7 సంవత్సరాలు, మల్లాపూర్ మండలం సాతారం ప్రాథమిక పాఠశాలలో 7 సంవత్సరాలు, ప్రస్తుతం మల్లాపూర్ మండలం రేగుంట ప్రాథమిక పాఠశాలలో గత 3 సంవత్సరాలుగా సేవలందిస్తున్నారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడంతో పాటు, పాఠశాల అభివృద్ధి, విద్యార్థుల ప్రతిభను వెలికితీయడం, విద్యా ప్రమాణాల మెరుగుదలకు ఆయన చేసిన కృషికి గుర్తింపుగా ఈ జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు లభించింది. ఈ సందర్భంగా పిఆర్ టియు టిఎస్ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు కోగిల కృష్ణ, కుంబాల శ్రీనివాస్ రెడ్డి, లక్కడి శ్రీనివాసరెడ్డి, మల్లాపూర్ మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు దేశిరాజు, రాజేష్, మంగ నలీన్ కుమార్, మాజీ మండల అధ్యక్షులు ఏనగందుల శ్రీనివాస్, తదితరులు నర్సింగ రావును అభినందించారు.



## సమస్యల పరిష్కారానికి ఛలో హైదరాబాద్



**చురకలు విలేకరి, జగిత్యాల, సెప్టెంబర్ 5 :** ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక, పెన్షనర్లు, కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం సెప్టెంబర్ 10న నిర్వహించే ఛలో హైదరాబాద్ ను విజయవంతం చేయాలని జగిత్యాల జిల్లా జేఏసీ నాయకులు పిలుపునిచ్చారు. టీజీఈజేఏసీ రాష్ట్ర చైర్మన్ మారం జగదీశ్వర్, సెక్రటరీ జనరల్ ఏలూరి శ్రీనివాస్ రావు పిలుపు మేరకు శుక్రవారం జిల్లా కలెక్టరేట్ వద్ద జిల్లా చైర్మన్ మిర్యాల నాగేందర్ రెడ్డి, కన్వీనర్ కందుకూరి రవిబాబు ఆధ్వర్యంలో వాల్ పోస్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ సీపీఎస్ రద్దు చేసి పాత పెన్షన్ అమలు, పీఆర్సీ అమలు, పెండింగ్ 6 డీఏల విడుదల, బిల్లుల విడుదల, ఉద్యోగుల ఆరోగ్య పథకం పటిష్ట అమలుతో పాటు 64 పెండింగ్ సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని డిమాండ్ చేశారు. జిల్లా నుండి కనీసం 3 వేల మంది తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఏ ఇట్యాల కిషన్, కో-చైర్మన్లు ఎండీ వకీల్, హరి అశోక్ కుమార్, వివిధ సంఘాల నాయకులు యాల్ల అమరనాథ్ రెడ్డి, ఖైరం హరికిరణ్, తుంగూరి సురేష్, శ్యామ్ సుందర్, గంగాధరి మహేష్, గోవర్ధన్, వేల్పుల స్వామి తదితరులు పాల్గొన్నారు.

## హరి అశోక్ కుమార్‌కు నంది పురస్కారం



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, సెప్టెంబర్ 5 :** జగిత్యాల జిల్లా కేంద్రంలో సీనియర్ సిటిజెన్స్, పెన్షనర్స్ జిల్లా అధ్యక్షులుగా పిల్లల నిరాధరణకు గురైన వృద్ధులకు విశిష్ట సేవలందిస్తున్న, ఇటీవలే పొగాకు నియంత్రణకు విశేషంగా కృషి చేస్తూ టుబాకో కంట్రోల్ హీరో అవార్డు పొందిన వివిధ సమాజ సేవలు చేస్తున్న రిటైర్డ్ తహసీల్దార్, న్యాయవాది హరి అశోక్ కుమార్ ను తెలంగాణ సాంస్కృతిక శాఖ సహకారం తో గానకోకిల కళానికేతన్ జగిత్యాల 34 వ వార్షికోత్సవ వేడుకల సందర్భంగా నంది పురస్కారాన్ని ఎమ్మెల్సీ ఎల్. రమణ, మాజీ మంత్రి జీవన్ రెడ్డిల చేతుల మీదుగా అందించి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి, బిఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి. జీవన్ రెడ్డి, మాజీ జడ్పి చైర్పర్సన్ దావ వసంత సురేష్, ధర్మపురి మున్సిపల్ చైర్ పర్సన్ నాగ లక్ష్మి, గానకోకిల వ్యవస్థాపక అధ్యక్షులు ఎలిగేటి రాజేంద్ర ప్రసాద్, అధ్యక్షులు ఎలగంధుల రవి, ప్రధాన కార్యదర్శి పుప్పాల అశోక్ కుమార్ పాల్గొన్నారు.

# విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకం

**-తల్లిదండ్రులు జన్మనిస్తే.. ఉపాధ్యాయులు జీవితానికి దిశానిర్దేశం చేస్తారు**
**-టీచర్స్ డే సందర్భంగా దూమల ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్ సందర్శన**
**-ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపిన జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే**




**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట సెప్టెంబర్ 05 :** విద్యార్థుల భవిష్యత్తుకు బలమైన పునాది వేస్తూ,వారి లక్ష్య సాధనకు మార్గనిర్దేశం చేసి,ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో కీలకమని జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే తెలిపారు.ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా శనివారం రోజున ఎల్లారెడ్డిపేట్ పోలీస్ స్టేషన్ పరిధిలోని దూమల ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ సందర్శించి, విద్యార్థుల విద్యాభ్యాసం , వారు సాధించాలనుకుంటున్న లక్ష్యాలు, భవిష్యత్ ప్రణాళికల గురించి అడిగి తెలుసుకున్నారు.మనకు జన్మనిచ్చేది తల్లిదండ్రులైతే..మన జీవితానికి జ్ఞానాన్ని, మార్గదర్శకత్వాన్ని అందించేది ఉపాధ్యాయులని తెలిపారు.ప్రతి ఒక్కరి జీవితంలో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో కీలకమని,విద్యార్థుల భవిష్యత్తుకు బలమైన పునాది వేస్తూ,వారిని ఉన్నత లక్ష్యాల వైపు నడిపించడంలో ఉపాధ్యాయుల పాత్ర అమూల్యమైనదని జిల్లా ఎస్పీ అన్నారు.నేను ఈరోజు రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీగా ఈ స్థాయిలో ఉన్నానంటే,నాకు విద్యాబుద్ధులు నేర్పి,మంచి మార్గాన్ని చూపించిన నా గురువుల పాత్ర ఎంతో ఉందని ఎస్పీ గారు తన గురువులను ఈ సందర్భంగా ఆత్మీయంగా గుర్తు చేసుకున్నారు.గురువులు విద్యార్థులకు మార్గం చూపించే దిక్సూచి వంటివారాని ,విద్యార్థులు గురువులు చూపిన మార్గంలో క్రమశిక్షణ,పట్టుదలతో ముందుకు సాగితే తమ లక్ష్యాలను సాధించి ఉన్నత శిఖరాలను అధిరోహించగలరన్నారు.విద్యార్థుల అభివృద్ధి కోసం ఉపాధ్యాయులు చేస్తున్న కృషిని,సేవలను కొనుయాడుతూ ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపి వారిని ఘనంగా సన్మానించారు. కష్టపడితే ఏదైనా సాధించవచ్చని అందరూ తమ లక్ష్యాలను చేరుకుని తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు మంచి పేరు తీసుకరావాలని ఆకాంక్షించారు.విద్యార్థి దశలో సోషల్ మీడియా,గంజాయి వంటి వాటికి దూరంగా ఉండాలని,సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఎస్పీ వెంట డిఎస్పీ నాగేంద్రచారి, సి.ఐ వెంకటేష్, ఎస్.ఐ లు పాఠశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.



# గ్రామస్థాయి నుంచి బీజేపీని బలోపేతం చేయాలి

**-కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలి**
**-కార్యకర్తలంతా ఐక్యంగా పనిచేయాలి**
**-మల్లారపు సంతోష్ రెడ్డి**



**చురకలు ప్రతినిధి,ఎల్లారెడ్డిపేట, సెప్టెంబర్ 05 :** ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ మండల శాఖ కార్యవర్గ సమావేశం మండల అధ్యక్షులు రేపాక రామచంద్రారెడ్డి అధ్యక్షతన శనివారం నిర్వహించారు. సమావేశానికి బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు మల్లారపు సంతోష్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా మండలంలో పార్టీని మరింత బలోపేతం చేయడంతో పాటు గ్రామస్థాయి నుంచి పార్టీ కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహించి ప్రజల్లోకి తీసుకెళ్లడంపై నాయకులు,కార్యకర్తలు చర్చించారు.ముఖ్యంగా కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ అభివృద్ధి, సంక్షేమ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించి,వాటి ద్వారా లబ్ధి పొందేలా ప్రజలకు సహకరించాలని నిర్ణయించారు.

**ప్రజా సమస్యలపై పోరాటానికి కార్యాచరణ**

రాబోయే రోజుల్లో బీజేపీ ఆధ్వర్యంలో చేపట్టాల్సిన కార్యక్రమాలు, మండలంలోని ప్రజా సమస్యలను గుర్తించి వాటి పరిష్కారం కోసం పార్టీ తరఫున నిర్వహించాల్సిన పోరాటాలపై సమావేశంలో చర్చించారు. ప్రతి గ్రామంలో పార్టీ కార్యకర్తల భాగస్వామ్యాన్ని పెంచేలా కార్యాచరణ రూపొందించాలని నాయకులు సూచించారు.ఈ సందర్భంగా జిల్లా ఉపాధ్యక్షులు మల్లారపు సంతోష్ రెడ్డి మాట్లాడుతూ.. పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంతో పాటు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రతి గ్రామంలోని ప్రజలకు వివరించాలని పిలుపునిచ్చారు. కార్యకర్తలంతా సమన్వయంతో, ఐక్యంగా పనిచేస్తే పార్టీ మరింత బలోపేతం అవుతుందని అన్నారు.గ్రామస్థాయిలో పార్టీకి బలమైన పునాది ఏర్పడేలా నాయకులు, కార్యకర్తలు నిరంతరం ప్రజలతో మమేకం కావాలని, ప్రజా సమస్యల పరిష్కారంలో ముందుండాలని సూచించారు.మండల అధ్యక్షులు రేపాక రామచంద్రారెడ్డి మాట్లాడుతూ పార్టీని క్షేత్రస్థాయిలో మరింత బలోపేతం చేసేందుకు ప్రతి కార్యకర్త చురుకైన పాత్ర పోషించాలని కోరారు. రాబోయే రోజుల్లో మండలంలోని అన్ని గ్రామాల్లో పార్టీ కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహించేలా కార్యాచరణ రూపొందిస్తామని తెలిపారు.ఈ సమావేశంలో మండల ప్రధాన కార్యదర్శులు దాసరి గణేష్, సింగరవేణి కృష్ణహరి, జిల్లా కౌన్సిల్ సభ్యులు లక్ష్మారెడ్డి, ఎస్టీ మోర్చా నాయకులు కిరణ్ నాయక్, మండల కమిటీ సభ్యులు, మండల కార్యవర్గ సభ్యులు, బీజేపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మార్పీఎస్ నాయకులకు ఘన సన్మానం



**చురకలు ప్రతినిది,ఎల్లారెడ్డిపేట, సెప్టెంబర్ 05 :** రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మండలం బాకురుపల్లి గ్రామంలో ఎమ్మార్పీఎస్ గ్రామ కమిటీ, కుల పెద్దల ఆధ్వర్యంలో ఎమ్మార్పీఎస్--ఎంఎస్పీ మండల, జిల్లా నాయకులకు ఘన సన్మానం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా నాయకులు ఖానాపురం లక్ష్మణ్ మాదిగతో పాటు మండల కమిటీ సభ్యులను శాలువాలతో సత్కరించారు.పద్మశ్రీ మందకృష్ణ మాదిగ నాయకత్వంలో నూతన మండల కమిటీ జాతి సమస్యలపై ముందుండి పోరాడుతుందని నాయకులు తెలిపారు. అనంతరం బాకురుపల్లి సర్పంచ్‌ను కూడా శాలువాతో సన్మానించి, గ్రామాభివృద్ధికి కృషి చేయాలని ఆకాంక్షించారు.కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్--ఎంఎస్పీ నాయకులు మునిగె ఎల్లం మాదిగ, అధ్య సామ్యూల్ మాదిగ, మొక్క కిషన్ మాదిగ, గొట్టిముక్కల భాస్కర్ మాదిగ, బొడ్డు దేవయ్య మాదిగ తదితరులతో పాటు కుల పెద్దలు, యువకులు, మహిళలు పాల్గొన్నారు.

## ఉత్తమ ఉపాధ్యాయురాలిగా మారపల్లి ఈశ్వరమ్మ



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ రామగిరి సెప్టెంబర్ 5 :** పెద్దపల్లి జిల్లా రామగిరి మండలం సెంటనరీ కాలనీ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయురాలిగా విధులు నిర్వహిస్తున్న మారపల్లి ఈశ్వరమ్మ జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయురాలిగా ఎంపికయ్యారు. పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష చేతుల మీదుగా ఉత్తమ ఉపాధ్యాయురాలి అవార్డును అందుకున్నారు.ఈ సందర్భంగా ఆల్ ఇండియా అంబేద్కర్ యువజనసంఘం జాతీయ ఉపాధ్యక్షుడు మామిడిపల్లి బాపయ్య , రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బొంకూరి మధు , రాష్ట్ర ఉపాధ్యక్షులు మైస రాజేష్,కవ్వంపల్లి సతీష్,జాతీయ కార్యదర్శి కొంకటి లక్ష్మణ్, పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు లంక సదయ్య,జిల్లా కో-కన్వీనర్ ఆకునూరి బాలంకూస్,జిల్లా నాయకులు బొచ్చు శంకర్, మోరే సారయ్య, బెజ్జాల రమేష్ తదితరులు ఈశ్వరమ్మను అభినందించారు.ఈశ్వరమ్మ విజయానికి సహకరించిన భర్త శనిగరపు పోచయ్య,కుటుంబ సభ్యులకు కూడా శుభాకాంక్షలు తెలిపారు.

## ఎస్పీని కలిసిన నూతన పోలీసు అధికారుల కార్యవర్గం



**చురకలు ప్రతినిధి,నిర్మల్, సెప్టెంబర్, 05 :** నిర్మల్ జిల్లా పోలీస్ అధికారుల సంఘానికి నూతనంగా ఎన్నికైన కార్యవర్గ సభ్యులు జిల్లా ఎస్పీ.జానకి షర్మిలను శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా నూతన కార్యవర్గ సభ్యులు జిల్లా ఎస్పీకి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. నూతనంగా ఎన్నికైన కార్యవర్గ సభ్యులను ఎస్పీ అభినందిస్తూ, తమపై అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తించాలని సూచించారు. పోలీస్ అధికారులు, సిబ్బంది సంక్షేమానికి ప్రాధాన్యతనిస్తూ, వారి సమస్యల పరిష్కారం, విధి నిర్వహణలో ఎదురయ్యే ఇబ్బందులపై సమన్వయంతో పనిచేయాలని ఎస్పీ సూచించారు. పోలీస్ శాఖలో క్రమశిక్షణ, సమన్వయం, సేవాభావాన్ని మరింత బలోపేతం చేయడంలో పోలీస్ అధికారుల సంఘం కీలక పాత్ర పోషించాలని తెలిపారు. పోలీస్ అధికారులు, సిబ్బంది సంక్షేమం కోసం సంఘం నిరంతరం కృషి చేయడంతో పాటు, శాఖ అభివృద్ధికి సహకరించాలని ఎస్పీ ఆకాంక్షించారు. ఈ సందర్భంగా నూతన కార్యవర్గ సభ్యులు ఎస్పీకి కృతజ్ఞతలు తెలియజేస్తూ, పోలీస్ శాఖ అభివృద్ధి, అధికారుల సంక్షేమం మరియు సమస్యల పరిష్కారం కోసం సమన్వయంతో పనిచేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో భైంసా ఏఎస్పీ సాయి కిరణ్, నిర్మల్ డీఎస్పీ శ్రీనివాస్, సీఐ కృష్ణ, ఆర్ఐ అమిత్ రామ్‌తో పాటు నిర్మల్ జిల్లా పోలీస్అధికారుల సంఘం నూతన కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

## ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడుగా బోయిని విద్యాసాగర్



**చురకలు విలేఖరి వీణవంక సెప్టెంబర్ 05 :** వీణవంక మండల ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు బోయిని విద్యాసాగర్ నియమితులయ్యారు. శనివారం తెలంగాణ రాష్ట్ర ఎసీ సెల్ అధ్యక్షుడు మానకొండూరు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ చేతుల మీదుగా ఆయన నియామక పత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా బోయిని విద్యాసాగర్ మాట్లాడుతూ తనకు ఈ పదవి రావడానికి కృషి చేసిన హుజురాబాద్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ ప్రణవ్ బాబు,రఘుపాల్ రెడ్డి,కొమ్మిడి రాకేష్ రెడ్డి,గంగాడి తిరుపతిరెడ్డి, సర్పంచ్ ఫోరం అధ్యక్షుడు గెల్లు శ్రీనివాస్ యాదవ్,పార్టీ నాయకులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. పార్టీ తనపై ఉంచిన బాధ్యతను సమర్థవంతంగా నిర్వహిస్తూ పార్టీ బలోపేతానికి తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని అన్నారు. తన నియామకానికి సహకరించిన నాయకులు, కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు.

## యువకుల ప్లంబర్ అసోసియేషన్ నూతన కార్యవర్గం ఏకగ్రీవ ఎన్నిక



**చురకలు ప్రతినిధి,నిర్మల్, సెప్టెంబర్, 05 :** న్యూ నిర్మల్ యంగ్ స్టార్స్ ప్లంబర్ అసోసియేషన్ నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా షేక్ ముదాసీర్,ఉపాధ్యక్షుడిగా షేక్ అప్రోచ్, కార్యదర్శిగా సయ్యద్ రఫీక్, కోశాధికారిగా శివకుమార్,సహ కోశాధికారిగా షేక్ ముజాహిద్, రైటర్‌గా షేక్ ఫైజల్ ఎన్నికయ్యారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ముత్యం రెడ్డి హాజరై ప్లంబర్ల సంక్షేమం,వృత్తిపరమైన అభివృద్ధి, హక్కులు తదితర అంశాలపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు షేక్ ముదాసీర్ మాట్లాడుతూ ప్లంబర్ల గౌరవం,హక్కులు,సంక్షేమం,భవిష్యత్తు కోసం యూనియన్ నిరంతరం కృషి చేస్తుందని తెలిపారు. ప్లంబర్ల సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో నూతన కార్యవర్గసభ్యులతో పాటు పలువురుప్లంబర్లు పాల్గొన్నారు.

## కూడా చైర్‌పర్సన్ గుండు సుధారాణికి అభినందనల వెల్లువ

**- పూలమొక్క,శాలువాతో సత్కరించిన మాజీ కార్పొరేటర్ మామిండ్ల రాజు**



**చురకలు ప్రతినిధి,హనుమకొండ,సెప్టెంబర్ 05 :** కాకతీయ అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ చైర్‌పర్సన్‌గా ప్రమాణ స్వీకారం చేసిన గుండు సుధారాణికి శుభాకాంక్షలు వెల్లువెత్తుతున్నాయి. శనివారం హనుమకొండలోని కూడా ప్రధాన కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా, 31వ డివిజన్ తాజా మాజీ కార్పొరేటర్ మామిండ్ల రాజు ఆమెను మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా గుండు సుధారాణికి పూలమొక్కను బహుకరించి, శాలువాతో ఘనంగా సత్కరించి అభినందనలు తెలియజేశారు. భవిష్యత్తులో ఆమె మరిన్ని ఉన్నత పదవులను అధిరోహించి ప్రజలకు సుపరిపాలన అందించాలని మామిండ్ల రాజు ఆకాంక్షించారు.

## కాలి నీటి బిందెలతో మహిళల ఆందోళన



**చురుకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట సెప్టెంబర్ 05 :** ఎల్లారెడ్డిపేట మండలం రాచర్ల తిమ్మాపూర్ గ్రామపంచాయతీ కార్యాలయం ఎదుట మహిళలు నీటి కోరత తీర్చాలని కోరుతూ కాలి నీటి బిందెలతో శనివారం ఆందోళన చేపట్టారు. తిమ్మాపూర్ గ్రామానికి చెందిన చుక్కల భీమయ్య ఇంటిదగ్గర బోరు చెడిపోయి రెండు నెలలు అవుతుంది.ఈ విషయాన్ని గ్రామ సర్పంచ్‌కు వార్డు సభ్యులకు అధికారులకు తెలిపిన ఇప్పటివరకు సరిచేయలేదని కొండరాజు.ఆల్లె లక్ష్మి కొండ లక్ష్మి చిక్కల మల్లవ్వ చిక్కల యాదమ్మ శ్రీ గాదరేనా తెలిపారు.మండలంలో బోర్ మెకానిక్ ఏం చేస్తున్నాడని వారు ప్రశ్నించారు. ఇప్పటికైనా మండల అభివృద్ధి అధికారి పట్టించుకోని బోరు బాగు చేయించి నీటి కొరత తీర్చాలని వారు కోరుతున్నారు.

# దొంగల ఆటలకు చెక్ పెట్టిన నిర్మల్ పోలీసులు




**చురకలు ప్రతినిధి,నిర్మల్, సెప్టెంబర్, 05 :** నిర్మల్ జిల్లా ఎస్పీ.జానకి షర్మిల ఆదేశాల మేరకు ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన టైగర్స్ టాస్క్ ఫోర్స్ వరుస దేవాలయ చోరీలు, హౌస్ బ్రేకింగ్ కేసులను ఛేదించింది. సీసీ కెమెరాలు, సాంకేతిక ఆధారాలతో దర్యాప్తు చేపట్టి 25 దొంగతనాల్లో నిందితుల ప్రమేయాన్ని గుర్తించి, 16 కేసుల్లో చోరీ సొత్తును రికవరీ చేశారు. నిందితుల నుంచి సుమారు 12 కిలోల వెండి ఆభరణాలు, ఆలయ కిరీటాలు, ?67 వేల నగదు, నిస్సాన్ మాగ్నైట్ కారు, మెల్టింగ్ మెషిన్ తదితరాలను స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసుల ఛేదనలో సమర్థవంతంగా పనిచేసిన పోలీసు అధికారులను, సిబ్బందిని జిల్లా ఎస్పీ అభినందించారు. దొంగతనాల నియంత్రణకు టైగర్స్ టాస్క్ ఫోర్స్ ద్వారా ప్రత్యేక నిఘా కొనసాగుతుందని, నేరాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసులు తెలిపారు.దొంగతనాల నియంత్రణకు టైగర్స్ టాస్క్ ఫోర్స్ ద్వారా ప్రత్యేక నిఘా కొనసాగుతుందని, దేవాలయాలు, ఇళ్లు, దుకాణాలను లక్ష్యంగా చేసుకుని దొంగతనాలకు పాల్పడే నిందితులపై కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసులు తెలిపారు. ప్రజలు తమ ఇళు ,, దుకాణాలు, దేవాలయాల వద్ద భద్రతా చర్యలు పాటించాలని, అనుమానాస్పద వ్యక్తులు లేదా కార్యకలాపాలు కనిపించిన వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని జిల్లా పోలీసు శాఖ సూచించింది.ఈ కేసుల ఛేదనలో కృషి చేసిన భైంసా అడిషనల్ ఎస్పీ. సాయి కిరణ్, నిర్మల్ డిఎస్పీ.శ్రీనివాస్, సి.ఐ.లు కృష్ణ, సమ్మయ్య, ౹ా×లు లింబాద్రి, గణేష్, శ్రీకాంత్,అశోక్, ఎస్.కె. గఫార్, హెడ్ కానిస్టేబుల్ జగన్ సింగ్, కానిస్టేబుళ్ళు తిరుపతి, సతీష్ తదితర పోలీసు సిబ్బందిని జిల్లా ఎస్పీ జానకి షర్మిల ప్రత్యేకంగా అభినందించారు.

### సినీ దిగ్గజం రాజబాబు సోదరుడు చిట్టిబాబుతో

# మంథని పాత్రికేయుల ఆత్మీయ భేటీ

**-మంథనిలో మహావాది సోదరులతో ప్రత్యేక గాన కచేరీ**



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్, సెప్టెంబర్, 05 :** తెలుగు సినిమా రంగంలో కమెడియన్‌గా విశేష గుర్తింపు పొందిన ప్రముఖ నటుడు రాజబాబు సోదరుడు చిట్టిబాబును మంథని సీనియర్ పాత్రికేయులు హైదరాబాద్ లోని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా చిట్టిబాబుతో పాత్రికేయులు ఆత్మీయంగా ముచ్చటించి, సినీ రంగానికి సంబంధించిన పలు ఆసక్తికర విషయాలను చర్చించుకున్నారు. అనంతరం ఆయన ఆహ్వానం మేరకు తేనేటి విందు స్వీకరించారు.ఈ సందర్భంగా చిట్టిబాబు పాత్రికేయులకు తిరుమల తిరుపతి దేవస్థానం జ్ఞాపికలను అందజేశారు. మంథని ప్రాంతానికి చెందిన పాత్రికేయులు తనను కలవడం పట్ల చిట్టిబాబు సంతోషం వ్యక్తం చేశారు.అదే సమయంలో తెలంగాణ ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు చిట్టిబాబుతో ఫోన్‌లో ఆత్మీయంగా సంభాషించారు. మంథనిలో మహావాది సోదరులతో అద్భుతమైన గాన కచేరీని ఏర్పాటు చేసి, ఆ కార్యక్రమానికి చిట్టిబాబు ముఖ్య అతిథిగా హాజరై తన చేతుల మీదుగా కార్యక్రమాన్ని నిర్వహించాలని మంత్రి శ్రీధర్ బాబు కోరినట్లు తెలిపారు.మంథని ప్రాంతంలో సంగీత, సాంస్కృతిక కార్యక్రమాలకు ప్రోత్సాహం అందించాలనే ఉద్దేశంతో ఈ ప్రత్యేక గాన కచేరీని నిర్వహించనున్నట్లు మంత్రి శ్రీధర్ బాబు పేర్కొన్నట్లు సమాచారం. చిట్టిబాబు వంటి సినీ రంగ ప్రముఖులు మంథనికి వచ్చి స్థానిక కళాకారులను ప్రోత్సహించడం ద్వారా ప్రాంతానికి మరింత గుర్తింపు లభిస్తుందని పాత్రికేయులు అభిప్రాయపడ్డారు.ఈ ఆత్మీయ భేటీ సినీ, పాత్రికేయ, సాంస్కృతిక రంగాల మధ్య స్నేహపూర్వక అనుబంధానికి వేదికగా నిలిచిందని పాత్రికేయులు పేర్కొన్నారు.

## గ్రామపంచాయతీ కార్యాలయం ఎదుట కాలి బిందెలతో మహిళల ఆందోళన



**చురుకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట సెప్టెంబర్ 05 :** ఎల్లారెడ్డిపేట మండలం రాచర్ల తిమ్మాపూర్ గ్రామపంచాయతీ కార్యాలయం ఎదుట మహిళలు నీటి కోరత తీర్చాలని కోరుతూ కాలి నీటి బిందెలతో శనివారం ఆందోళన చేపట్టారు.తిమ్మాపూర్ గ్రామానికి చెందిన చుక్కల భీమయ్య ఇంటిదగ్గర బోరు చెడిపోయి రెండు నెలలు అవుతుంది.ఈ విషయాన్ని గ్రామ సర్పంచ్ కు వార్డు సభ్యులకు అధికారులకు తెలిపిన ఇప్పటివరకు సరిచేయలేదని కొండరాజు. ఆల్లె లక్ష్మి కొండ లక్ష్మి చిక్కల మల్లవ్వ చిక్కల యాదమ్మ శ్రీ గాదరేనా తెలిపారు, మండలంలో బోర్ మెకానిక్ ఏం చేస్తున్నాడని వారు ప్రశ్నించారు. ఇప్పటికైనా మండల అభివృద్ధి అధికారి పట్టించుకోని బోరు బాగు చేయించి నీటి కొరత తీర్చాలని వారు కోరుతున్నారు.

## కాంగ్రెస్‌లో చేరిన కోర్కల్ సర్పంచ్



**చురకలు విలేఖరి వీణవంక సెప్టెంబర్ 05 :** వీణవంక మండలంలో కాంగ్రెస్‌పార్టీ దూకుడు కొనసాగుతుంది. శనివారం రోజున వీణవంక మండలం కోర్కల్ గ్రామ సర్పంచ్ రమ్యకృష్ణ-అనిల్,వార్డు సభ్యులు,కుల సంఘాల అధ్యక్షులు,వివిధ పార్టీలకు చెందిన 150 మంది నాయకులు హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు.కాంగ్రెస్ పార్టీ కండువా కప్పిపార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ..ఇసుక మీద ఆధారపడి జీవనం సాగిస్తున్న మాకు సాండ్ టాక్స్ కల్పించి జీవనోపాధి కల్పించారని, కాంగ్రెస్ పార్టీ అందిస్తున్న సంక్షేమ పథకాలు ప్రజలకు చేరి వారు సంతోషంగా ఉన్నారని,ఆ పథకాలకు ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నట్లు తెలిపారు.గ్రామంలోని కొన్ని సమస్యలు ప్రణవ్ దృష్టికి తీసుకురాగా వాటిని పరిష్కరిస్తానని తెలిపారు.అర్హులైన ప్రతి లబ్ధిదారునికి సంక్షేమ పథకాలు అందిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు రఘుపాల్ రెడ్డి, గంగాడి తిరుపతిరెడ్డి, సాహెబ్ హుస్సేన్,కొమ్మిడి రాకేష్ రెడ్డి, సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు గెల్లు శ్రీనివాస్,ఎల్లారెడ్డి, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మహిళా సాధికారతతోనే సమాజాభివృద్ధి

**-జిల్లా మహిళా సాధికారత కేంద్రం**



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ సెప్టెంబర్ 5 :** మహిళల హక్కులు, భద్రత, సమగ్ర వికాసం సాధించినప్పుడే సమాజం వేగంగా అభివృద్ధి చెందుతుందని, మహిళా సాధికారత అనేది కేవలం ఒక శాఖ బాధ్యత మాత్రమే కాక ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని జిల్లా మహిళా సాధికారత కేంద్రం కోఆర్డినేటర్ దయా అరుణ పేర్కొన్నారు. స్థానిక సుల్తానాబాద్ మండల సమాఖ్య కార్యాలయంలో జిల్లా మహిళా సాధికారత కేంద్రం ఆధ్వర్యంలో మహిళలకు ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో జిల్లా మహిళా సాధికారత కేంద్రం కోఆర్డినేటర్ దయా అరుణ మరియు జెండర్ స్పెషలిస్ట్ భూపల్లి సంస్కృతి ముఖ్య అతిథులుగా హాజరై ప్రసంగించారు. మహిళా శిశు సంక్షేమ శాఖ ద్వారా ప్రభుత్వం అందిస్తున్న సేవలు, పథకాలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. సమాజంలో ఇంకా కొనసాగుతున్న లింగ వివక్షను వీడి, ఆడపిల్లలను అన్ని రంగాల్లో ప్రోత్సహించాలని కోరారు. చట్టాలపై అవగాహన కలిగి ఉండడం ద్వారా మహిళలు తమ హక్కులను రక్షించుకోవచ్చని తెలిపారు. ఆపద సమయంలో తక్షణ సహాయం కోసం అందుబాటులో ఉన్న టోల్ ఫ్రీ నెంబర్లు – 1098 (చైల్డ్ హెల్ప్ లైన్), 181 (ఉమెన్ హెల్ప్ లైన్), 112 (ఎమర్జెన్సీ రెస్పాన్స్),14567 (సీనియర్ సిటిజన్స్), 155326ల వినియోగంపై సమగ్ర అవగాహన కల్పించారు. మహిళల ఆరోగ్యం మరియు వ్యక్తిగత పరిశుభ్రతపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని వక్తలు సూచించారు. గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ నివారణకు అందించే వ్యాక్సిన్ ప్రాముఖ్యతను, ఋతుక్రమ సమయంలో పాటించాల్సిన పరిశుభ్రతను వివరించారు. నవజాత శిశువులకు ముర్రుపాలు పట్టడం ద్వారా కలిగే ఆరోగ్య ప్రయోజనాలు, "పోషణ మాస ఉత్సవాల" ముఖ్య ఉద్దేశాన్ని సభకు విశదీకరించారు. మహిళలు ఆర్థికంగా, సామాజికంగా బలోపేతమై అన్ని రంగాల్లో ముందంజలో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ ప్రాజెక్ట్ మేనేజర్లు నరసమ్మ, కనకయ్య, కమ్యూనిటీ కోఆర్డినేటర్లు శ్రీధర్, అరుణ, అనసూర్య, జ్యోతిలతో పాటు మండల సమాఖ్య ప్రతినిధులు, పెద్ద సంఖ్యలో స్వశక్తి సంఘాల మహిళలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# బాధితులకు అండగా బీఆర్ఎస్ నేత కొత్త జయపాల్ రెడ్డి

**- గ్రామస్తులతో కలిసి సమస్యలను కేటీఆర్ దృష్టికి తీసుకెళ్లిన జయపాల్ రెడ్డి**

**- ముంపు గ్రామంగా ప్రకటించేంత వరకూ... అండగా నిలుస్తామని భరోసా**



**చురకలు ప్రతినిధి, కరీంనగర్, సెప్టెంబర్ 5 :** నారాయణపూర్ ముంపు గ్రామ బాధితులకు బీఆర్ఎస్ సీనియర్ నేత కొత్త జయపాల్ రెడ్డి అండగా నిలిచారు. కరీంనగర్ లో నిర్వహించిన యువ గర్జన సభకు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ హాజరయ్యారు. నగరంలోని త్రిదా హోటల్లో కేటీఆర్ ను బీఆర్ఎస్ సీనియర్ నాయకులు కొత్త జయపాల్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. నారాయణపూర్ ముంపు గ్రామ బాధితులను ఆయన కేటీఆర్ వద్దకు తీసుకెళ్లారు. ముంపు గ్రామ బాధితుల సమస్యలను కేటీఆర్ దృష్టికి తీసుకెళ్లారు. నారాయణపూర్ గ్రామస్తుల సమస్యలను సమూలంగా వివరించారు. కాగా సానుకూలంగా స్పందించిన కేటీఆర్ బీఆర్ఎస్ అధికారంలోకి రాగానే ముంపుగ్రామంగా ప్రకటిస్తామని హామీ ఇచ్చినట్లు తెలిసింది. నారాయణ పూర్ గ్రామస్తులకు అండగా నిలుస్తానని ... జయపాల్ రెడ్డి భరోసా కల్పించారు. బాధితులకు న్యాయం జరిగేంత వరకూ పోరాటం చేస్తామని తెలిపారు. బాధితులకుభోజన వసతి కల్పించారు.

# ప్రజలకు పారదర్శకమైన, వేగవంతమైన సేవలందించాలి

**-శాంతి భద్రతల పరిరక్షణలో కఠినంగా వ్యవహరించాలి : జిల్లా ఎస్పీ మహేష్ బి గీతే**



**చురకలు ప్రతినిధి,ఎల్లారెడ్డి పేట సెప్టెంబర్ 05 :** వార్షిక తనిఖీల్లో భాగంగా శనివారం రోజున ఎల్లారెడ్డిపేట సర్కిల్ కార్యాలయం మరియు పోలీస్ స్టేషన్‌ను జిల్లా ఎస్పీ తనిఖీ చేశారు. ఈసందర్భంగా ఎస్పీ గారు పోలీసు సిబ్బంది నుంచి గౌరవ వందనం స్వీకరించి వారు ప్రదర్శించిన ఫుట్ డ్రిల్, లాఠీ డ్రిల్ను పరిశీలించి అభినందించారు. అనంతరం స్టేషన్ మరియు సర్కిల్ పరిధిలో నమోదైన కేసులు, పెండింగ్ కేసుల దర్యాప్తు పురోగతి, స్టేషన్ రికార్డుల నిర్వహణ, సిబ్బంది హాజరు,పెట్రోలింగ్ నిర్వహణ, రౌడీషీటర్లు, పాత నేరస్తులపై నిఘా తదితర అంశాలను క్షుణ్ణంగా సమీక్షించారు. ప్రజలకు అందిస్తున్న పోలీసు సేవలపై ఆరా తీసి సర్కిల్ పరిధిలోని అధికారులు, సిబ్బంది పనితీరు భేషుగ్గా ఉందని అభినందించారు. శాంతి భద్రతల పరిరక్షణ విషయంలో అప్రమత్తంగా ఉంటూ శాంతి భద్రతలకు విఘాతం కలిగించే వారి పట్ల కఠినంగా వ్యవహరించాలని అధికారులను ఎస్పీ గారు ఆదేశించారు. ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించేందుకు సాంకేతికతను సమర్థవంతంగా వినియోగిస్తూ, పోలీస్ స్టేషన్‌కు వచ్చే ప్రతి ఫిర్యాదుపై వేగంగా స్పందించి పారదర్శకమైన సేవలు అందించాలని సూచించారు. సైబర్ నేరాలు, ఆన్‌లైన్ మోసాలు, డిజిటల్ చెల్లింపుల భద్రత, మోసగాళ్లు అనుసరిస్తున్న కొత్త పద్ధతులపై ప్రజలను చైతన్యపరిచి, అప్రమత్తం చేయాలని అధికారులను ఆదేశించారు. డయల్--112 కు వచ్చే ప్రతి కాల్‌పై వెంటనే స్పందించి, సంఘటన స్థలానికి వేగంగా చేరుకుని బాధితులకు తక్షణ న్యాయం అందేలా చర్యలు తీసుకోవాలన్నారు. పాత నేరస్తులపై, రౌడీ షీటర్స్ పై నిరంతర నిఘా కొనసాగించాలని, వారిని ఎప్పటికప్పుడు తనిఖీ చేస్తూ నేరాల నివారణకు కృషి చేయాలని సూచించారు. ప్రజల భద్రతే పోలీస్ శాఖ ప్రధాన లక్ష్యమని, ప్రజలకు పోలీసులపై మరింత నమ్మకం కలిగే విధంగా విధులు నిర్వహించాలని, విధులలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే శాఖాపరమైన చర్యలు తప్పవని సూచించారు. రోడ్డు భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని, డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు, హెల్మెట్, సీట్‌బెల్ట్ వినియోగంపై ప్రత్యేక డ్రైవ్‌లు నిర్వహించాలని, ప్రమాదకర డ్రైవింగ్, మైనర్ల వాహనాల వినియోగం పై చట్టపరమైన చర్యలు కొనసాగించాలని తెలిపారు. అనంతరం స్టేషన్ ఆవరణలో పోలీస్ అధికారులతో కలిసి మొక్కలు నాటారు. ఎస్పీ గారి వెంట డిఎస్పీ నాగేంద్రచారి, సి.ఐ వెంకటేష్,ఎస్.ఐ లు రమేష్, శ్రీకాంత్, లక్ష్మణ్ , సిబ్బంది పాల్గొన్నారు.

## పోచమ్మ తల్లి ఆలయ వార్షికోత్సవ కరపత్రం ఆవిష్కరణ



**చురకలు విలేకరి, జగిత్యాల, సెప్టెంబర్ 5 :** శ్రీ లోకమాత పోచమ్మ తల్లి దేవాలయం 64వ వార్షికోత్సవ ఉత్సవాలకు సంబంధించిన కరపత్రాన్ని జగిత్యాల ఆర్డీఓ పులి మధుసూదన్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అమ్మవారి కరుణాకటాక్షాలు ప్రజలందరిపై ఎల్లప్పుడూ ఉండాలని,ప్రజలు సుఖసంతోషాలతో , ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. ఈనెల 8వ తేదీ మంగళవారం నుంచి 11వ తేదీ శుక్రవారం వరకు వార్షికోత్సవ ఉత్సవాలు నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకుని ఆశీస్సులు పొందాలని వారు కోరారు.

## ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం



**చురకలు,విలేఖరి,వెల్గటూర్, సెప్టెంబర్ 05 :** జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండలంలో శనివారం ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో సర్వేపల్లి రాధాకృష్ణ జన్మదినం పురస్కరించుకొనిఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. మండల కేంద్రంలో శ్రీ చైతన్య పాఠశాల విద్యార్థులు కరస్పాండెంట్ బి, సతీష్ తోపాటు ఉపాధ్యాయు లను శాలువాలతోసన్మానించి గౌరవించుకున్నారు. మండలంలోని అన్ని పాఠశాలల్లో ఉపాధ్యాయ దినోత్సవంలో భాగంగా విద్యార్థులు తమ ఉపాధ్యాయులను సన్మానించుకున్నారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు సర్వేపల్లి రాధాకృష్ణ జీవిత విశేషాలను విద్యార్థులకు తెలియజేస్తూ,ఆయన మార్గాన్ని ఎంచుకొని ఉన్నత్తులుగా ఎదగాలని సూచించారు.

## కోరుట్ల 16వ వార్డులో ఓటరు సేవలకు ప్రత్యేక అవకాశం



**చురకలు ప్రతినిధి, కోరుట్ల, సెప్టెంబర్ 5 :** కోరుట్ల మున్సిపాలిటీ 16వ వార్డులో శనివారం ఓటర్లకు చిరునామా మార్పు, వివరాల సవరణ, కొత్తగా ఓటరు నమోదు చేసుకునే అవకాశం కల్పించినట్లు కౌన్సిలర్ పొట్ట సురేందర్ తెలిపారు. ఎస్ఐఆర్‌లో నోటీసులు అందుకున్న వారు ధ్రువపత్రాలతో వివరాలు సరిచేసుకోవచ్చన్నారు. 18 ఏళ్లు నిండిన యువత ఫారమ్-6 ద్వారా కొత్తగా నమోదు చేసుకోవచ్చని తెలిపారు. శనివారం, ఆదివారం ఉదయం 11 నుంచి సాయంత్రం 6 గంటల వరకు చాకలి సంఘం వద్ద బీఎల్ఓలు విజయ, పావని, వార్డు అధికారి జగదీష్ అందుబాటులో ఉంటారని పేర్కొన్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# నేతన్న పిలుపు మేరకు కేటీఆర్ రాక

**-ఎలక్ట్రానిక్ జాకార్డ్ టెక్నాలజీతో కొత్త హ్యాండ్‌లూమ్ మగ్గం ఆవిష్కరణ**

**-'వెండి వెన్నెల' చీరను ఆవిష్కరించిన కేటీఆర్**



**చురకలు ప్రతినిధి,ఎల్లారెడ్డి పేట సెప్టెంబర్ 05 :** నేతన్న విజయ్ ప్రయత్నాలకు అభినందనలు.. బీఆర్ఎస్ ప్రభుత్వం రాగానే కర్మాగారం ఏర్పాటు చేస్తామని హామీ ఎల్లారెడ్డిపేట అరుణప్రభ చేనేత రంగంలో ఆధునిక సాంకేతికతను వినియోగిస్తూ కొత్త తరహా హ్యాండ్‌లూమ్ మగ్గాన్ని రూపొందించిన సిరిసిల్ల నేతన్న నల్లా విజయ్‌ను బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అభినందించారు. విజయ్ ఆహ్వానం మేరకు సిరిసిల్లలోని ఆయన నివాసానికి వచ్చిన కేటీఆర్.. ఎలక్ట్రానిక్ జాకార్డ్ టెక్నాలజీతో ఏర్పాటు చేసిన నూతన హ్యాండ్‌లూమ్ మగ్గాన్ని పరిశీలించి ఆవిష్కరించారు. అదే మగ్గంపై రూపొందించిన ప్రత్యేకమైన 'వెండి వెన్నెల' చీరను కూడా కేటీఆర్ ఆవిష్కరించారు.ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. సిరిసిల్లకు చెందిన ప్రముఖ చేనేత కళాకారుడు నల్లా పరంధాములు ఒకప్పుడు అగ్గిపెట్టెలో పట్టే చీరను నేసి ప్రపంచవ్యాప్తంగా సిరిసిల్ల చేనేత కళకు గుర్తింపు తీసుకొచ్చారని గుర్తుచేశారు. ఆయన వారసత్వాన్ని కొనసాగిస్తూ కుమారుడు నల్లా విజయ్ ఆధునిక సాంకేతికతను చేనేత కళతో మేళవిస్తూ అనేక వినూత్న ప్రయోగాలు చేస్తున్నారని ప్రశంసించారు .'షిఫ్ట్ జాకార్డ్' వంటి ఆధునిక సాంకేతికతను వినియోగిస్తూ వెండి, బంగారంతో ప్రత్యేకమైన చీరలను రూపొందించడం అభినందనీయ మన్నారు.విజయ్ రూపొందించిన 'వెండి వెన్నెల' చీర అద్భుతంగా ఉందని కేటీఆర్ పేర్కొన్నారు.విజయ్ చేస్తున్న ప్రయోగాలను ప్రత్యక్షంగా చూసి అభినందించాలనే ఉద్దేశంతో ఆయన ఆహ్వానం మేరకు వచ్చానని తెలిపారు. విజయ్ ప్రతిభను అభినందించిన కేటీఆర్.. భవిష్యత్తులో బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే చేనేత రంగాన్ని మరింత బలోపేతం చేసేందుకు పూర్తి సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. విజయ్ కోసం సిరిసిల్లలో అద్భుతమైన కర్మాగారం ఏర్పాటు చేయడంతో పాటు అవసరమైన సబ్సిడీలు అందించి, ఈ సాంకేతికతను మరింత మంది నేతన్నలు అందిపుచ్చుకునేలా ప్రోత్సహిస్తామని చెప్పారు.సిరిసిల్లను కేవలం పవర్‌లూమ్ పరిశ్రమకే పరిమితం చేయకుండా ఆధునిక సాంకేతికతతో కూడిన హ్యాండ్‌లూమ్ చేనేతకు కూడా ప్రధాన కేంద్రంగా తీర్చిదిద్దాలన్న లక్ష్యంతో విజయ్ చేస్తున్న ప్రయత్నాలు ప్రశంసనీయమని కేటీఆర్ అన్నారు.

**నేతన్నలకు శ్రమ తగ్గుతుంది**

ఎలక్ట్రానిక్ జాకార్డ్ టెక్నాలజీతో మగ్గంపై పని వేగం పెరగడంతో పాటు నేతన్నల శ్రమ గణనీయంగా తగ్గుతుందని నల్లా విజయ్ తెలిపారు. ముఖ్యంగా మహిళా కార్మికులకు ఈ సాంకేతికత ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని, తక్కువ శ్రమతో ఎక్కువ ఉత్పత్తి సాధించే అవకాశం ఉంటుందని వివరించారు. ఆధునిక సాంకేతికతతో రూపొందిస్తున్న ప్రత్యేకమైన చీరలకు వినియోగదారుల నుంచి మంచి ఆదరణ లభిస్తోందని, తద్వారా నేతన్నలకు అదనపు ఆదాయం సమకూరు తొందన్నారు.చేనేత రంగాన్ని ప్రోత్సహించడంలో కేటీఆర్ ఎప్పుడూ ముందుంటారని విజయ్ తెలిపారు. గతంలో తాము రూపొందించిన వినూత్న చీరలను కూడా కేటీఆర్ చేతుల మీదుగా ఆవిష్కరించామని గుర్తుచేశారు. ఈసారి ఎలక్ట్రానిక్ జాకార్డ్ టెక్నాలజీతో ఏర్పాటు చేసిన హ్యాండ్‌లూమ్ మగ్గంతో పాటు దానిపై రూపొందించిన 'వెండి వెన్నెల' చీరను కేటీఆర్ చేతుల మీదుగా ఆవిష్కరించు కోవడం ఎంతో ఆనందంగా ఉందని విజయ్ పేర్కొన్నారు.

# అల్ఫోర్స్‌లో ఘనంగా టీచర్స్ డే వేడుకలు



**చురకలు విలేకరి, మల్యాల, సెప్టెంబర్ 5 :** మాజీ రాష్ట్రపతి డాక్టర్ సర్వపల్లి రాధాకృష్ణన్ జయంతి సందర్భంగా శనివారం అల్ఫోర్స్ విద్యార్థులు,ఉపాధ్యాయులు ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఆల్ఫోర్స్ విద్యాసంస్థల ఛైర్మన్ డాక్టర్ వి. నరేందర్ రెడ్డి ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై, కార్యక్రమాన్ని అలంకరించారు.ఛైర్మన్ ఉపాధ్యా యులందరినీ శాలువాతో సత్కరించగా ,ప్రతిగా ఉపాధ్యాయులందరూ కలిసి ఆయనను సత్కరించారు. ఈ సందర్భంగా విద్యార్థులను అలరించడానికి ఉపాధ్యాయులు ఒక అర్థవంతమైన నాటికను ప్రదర్శించారు.

# కేరళ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్‌లో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు




**చురకలు ప్రతినిధి కోరుట్ల, సెప్టెంబర్ 05 :** భారత మాజీ రాష్ట్రపతి, ప్రముఖ విద్యావేత్త డా. సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని పురస్కరించుకుని కోరుట్లలోని కేరళ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్‌లో శనివారం ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా 10వ తరగతి విద్యార్థినీ, విద్యార్థులు ఒక్కరోజు ఉపాధ్యాయులుగా మారి వివిధ తరగతులకు బోధించారు. అనంతరం తమ అనుభవాలను ఉపాధ్యాయులు, తోటి విద్యార్థులతో పంచుకున్నారు. ఉపాధ్యాయ వృత్తి ఎంతో ఉన్నతమైన దని విద్యార్థుల్లో నైతిక విలువలను పెంపొందిస్తూ వారిని ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దేందుకు ఉపాధ్యాయులు ఎంతగా శ్రమిస్తారో ఈ కార్యక్రమం ద్వారా తెలుసుకున్నామని విద్యార్థులు తెలిపారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ సెలెన్ బారీ మాట్లాడుతూ ప్రతి విద్యార్థి పాఠశాల స్థాయి నుంచే కష్టపడి చదివి, తన లక్ష్యాన్ని సాధించి ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు.తల్లిదండ్రులు, గురువులు,తాము చదువుకున్న పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు. పాఠశాల కరస్పాండెంట్ ఎం.ఏ.బారీ మాట్లాడుతూ,డా. సర్వేపల్లి రాధాకృష్ణన్ 1888 సెప్టెంబర్ 5న జన్మించి, గొప్ప విద్యావేత్తగా ఎదిగి ఉపాధ్యాయ వృత్తితో తన ప్రస్థానాన్ని ప్రారంభించారని తెలిపారు. తన అసాధారణ ప్రతిభతో భారత రాష్ట్రపతి పదవిని చేపట్టి దేశానికి విశేష సేవలందించారని పేర్కొన్నారు. తన పుట్టినరోజును ఉపాధ్యాయ దినోత్సవంగా జరుపుకోవాలని ఆయన స్వయంగా సూచించడం ద్వారా ఉపాధ్యాయ వృత్తికి ఎనలేని గౌరవాన్ని తీసుకువచ్చారని అన్నారు.విద్యార్థులు క్రమశిక్షణతో ముందుకు సాగుతూ ఎన్ని ఆటంకాలు ఎదురైనా ఆత్మవిశ్వా సాన్ని కోల్పోకుండా లక్ష్యాలను సాధించాలని ఆయన సూచించారు. తల్లిదండ్రులు,గురువులు, శ్రేయోభిలాషుల సహాయ సహకారాలతో ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలని విద్యార్థులకు సందేశమిచ్చారు. అనంతరం ఒక్కరోజు ఉపాధ్యాయులుగా బాధ్యతలు నిర్వహించిన 10వ తరగతి విద్యార్థినీ విద్యార్థులకు పాఠశాల కరస్పాండెంట్ ఎం.ఏ. బారీ, ప్రిన్సిపల్ సెలెన్ బారీ, ఛైర్మన్ ఎం.ఏ. హాది బహుమతులు అందజేశారు. పాఠశాలలో పనిచేస్తున్న బోధన బోధనేతర సిబ్బందిని శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ ఎం.ఏ. బారీ, ప్రిన్సిపల్ సెలెన్ బారీ, ఛైర్మన్ ఎం.ఏ. హాది, ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు, బోధనేతర సిబ్బంది, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

# అభివృద్ధి మరియు సంక్షేమమే కాంగ్రెస్ ఎజెండా..

**-రాష్ట్ర ప్రభుత్వ విప్, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు**




**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ సెప్టెంబర్ 5 :** రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి వెయ్యి రోజులు పూర్తి చేసుకున్న సందర్భంగా శనివారం పెద్దపల్లి జిల్లా కేంద్రంలో పెద్దపల్లి పట్టణంలోని చీకురాయి రోడ్ నుంచి జెండా చౌరస్తా వరకు రాష్ట్ర ప్రభుత్వ విప్, పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు గారు ర్యాలీ నిర్వహించారు.ఈ ర్యాలీలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు భారీగా పాల్గొని సంబరాలు జరుపుకున్నారు.ఈ సందర్భంగా ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే విజయరమణ రావు మాట్లాడుతూ...కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రూ.500కే గ్యాస్ సిలిండర్, రేషన్ కార్డుల ద్వారా సన్న బియ్యం వంటి అనేక పథకాలను అమలు చేస్తున్నట్లు గుర్తు చేశారు. రైతుల నుంచి గింజ కటింగ్ లేకుండా ధాన్యం కొనుగోలు చేసిన ఘనత నియోజకవర్గంలో తనదేనన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా రూ. 1540 కోట్లు సన్న ధాన్యానికి బోనస్ చెల్లిస్తే, పెద్దపల్లి నియోజకవర్గంలో రూ.80.68 కోట్లను రైతులకు బోనస్ చెల్లించామని తెలిపారు. వరంగల్ డిక్లరేషన్ ఇచ్చిన హామీ మేరకు 25లక్షల మంది రైతులకు రూ. 21 వేల కోట్లు ఒక్కో రైతుకు రూ. 2లక్షల చొప్పున రుణ మాఫీ చెల్లించి తిరిగి బ్యాంకుల నుంచి రుణాలు ఇప్పించామని గుర్తు చేశారు. బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో ఏనాడైనా ఏ ఒక్క రైతుకైనా లక్ష రూపాయల రుణ మాఫీ ఏక కాలంలో చేశారా అని ప్రశ్నించారు. రైతుల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం నిరంతరం పని చేస్తుందని, రైతులు ఎవరూ అధైర్యపడవద్దని తెలిపారు. ఉచిత బస్సు ప్రయాణంపై బీఆర్ఎస్ అక్కసు వెళ్లగక్కుతోందని దుయ్యబట్టారు. రూ. 5లక్షల నుంచి 10లక్షల వరకు ఆరోగ్యశ్రీ పరిధిని విస్తరించినట్లు పేర్కొన్నారు. నియోజకవర్గానికి 3500 ఇళ్లను మంజూరు చేయగా, ఇప్పటికే మొదటి విడతలో 3వేల ఇళ్లు నిర్మాణ దశలో ఉన్నాయని గుర్తు చేశారు. రూ. 5 లక్షలతో ఇందిరమ్మ ఇంటి పథకంతో పేదల సొంతింటి కల నెరవేరిందన్నారు. మరో 10 రోజుల్లో రెండో విడత ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ చేపట్టనున్నట్లు తెలిపారు. పెద్దపల్లి బైపాస్ రోడ్డు నిర్మాణానికి రూ. 88కోట్లు విడుదల చేయించామని, పనులు కొనసాగుతున్నాయని, మరో 80 కోట్లు భూ సేకరణ కోసం నిధులు మంజూరు చేయించనున్నట్లు వెల్లడించారు. పెద్దపల్లి జిల్లా ప్రభుత్వ ఆస్పత్రిని 50 పడకల నుంచి 100 పడకలకు విస్తరించి రూ. 53 కోట్లు మంజూరు చేసినట్లు తెలిపారు. స్వయాన కేంద్ర మంత్రి బండి సంజయ్ నియోజకవర్గ కేంద్రంలో ఆర్టీబీ పనులు నత్తనడకన సాగుతున్నాయని, కానీ పెద్దపల్లిలో మాత్రం ఆర్‌ఓబీ పనులు చకచక సాగి పూర్తి దశకు చేరుకున్నాయన్నారు. రెండు, మూడు నెలల్లో ఆర్టీబీ ప్రజలకు అందుబాటులోకి కూడా తీసుకువస్తామని తెలిపారు. అవినీతి రహిత పాలనే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమన్నారు. మహిళలకు గతంలో 3100 కోట్ల వడ్డీ బకాయి పెట్టిన బీఆర్ఎస్ అసత్య ప్రచారాలు చేస్తోందని విమర్శించారు. కాంగ్రెస్ సర్కారు హయంలో ఆమ్ ఆద్మీ బీమా యోజన పథకాన్ని కొనసాగిస్తున్నామని, విడతల వారీగా మహిళలకు వడ్డీ బకాయిలను వారి బ్యాంకు ఖాతాల్లో జమ చేస్తున్నట్లు స్పష్టం చేశారు. ప్రజా సంక్షేమం కోసం నిరంతరం పని చేస్తున్న రేవంత్ సర్కారుపై మాజీ మంత్రి కేటీఆర్ అసత్య ప్రచారాలు, ఆరోపణలు చేయడం మానుకోవాలని హితవు పలికారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో అమలు చేస్తున్నటువంటి సంక్షేమ పథకాల పట్ల ప్రజలందరూ ఆనందంగా ఉన్నారని ప్రతిపక్షాలకు అది మింగుడుపడటం లేదని విమర్శించారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్, పెద్దపల్లి, సుల్తానాబాద్ మున్సిపల్ ఛైర్మన్లు, వైస్ ఛైర్మన్లు, వ్యవసాయ మార్కెట్ ఛైర్మన్లు, సింగిల్ విండో ఛైర్మన్లు, డైరెక్టర్లు, పట్టణ కౌన్సిలర్లు, పలు గ్రామాల సర్పంచులు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు, పట్టణ అధ్యక్షులు,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు,యూత్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.